జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :323 | పేజీలు 8 | వెల : 5 | మంగళవారం 12 ఆగష్టు 2025

జాతీయ దినపత్రిక

ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY

వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

**ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...**

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

**టారిఫ్**

| మల్టీకలర్ | బ్లాక్ & వైట్ పేజీ |
|---|---|
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

పూజ్యాయ రాఘవేంద్రాయ సత్యధర్మ రతాయచ!
భజతాం కల్ప వృక్షాయ నమతాం కామధేనవే!!

# శ్రీ రాఘవేంద్ర స్వామి 354వ సప్తరాత్రోత్సవ ఆరాధన మహోత్సవాలు



పరమపూజ్య
**శ్రీ సుయతీంద్రతీర్థులు**
పూర్వపీఠాధిపతులు





**శ్రీ సుబుదేంద్ర తీర్థులు**
పీఠాధిపతులు,
శ్రీ రాఘవేంద్రస్వామి మఠం,
మంత్రాలయం

**ఆరాధన మహోత్సవాలు 08-08-2025 నుండి 14-08-2025 వరకు జరుగును**

## మహారథోత్సవం

తేది: 12-08-2025 మంగళవారం జరుగును.

స్వామి వారి మహారథోత్సవం చూతము రండి.. రారండి..!




పవిత్ర తుంగభద్రా నదీ తీరాన శ్రీ మంత్రాలయ క్షేత్రంలో వెలసిన శ్రీశ్రీశ్రీ గురు రాఘవేంద్ర స్వామి వార్ల 354వ సప్త ఆరాధన మహోత్సవాలలో పాల్గొని, శ్రీ స్వామి వారి మూల బృంధావన దర్శన భాగ్యాన్ని కనులారా తిలకించి, రాఘవరాయుడి ఆశీర్వాదములను పొంది స్వామి వారి కృపా కటాక్షమునకు పాత్రులు కాగలరని మనవి.

**శ్రీ రాఘవేంద్రస్వామి మఠం, మంత్రాలయం, కర్నూలు జిల్లా. ఆంధ్రప్రదేశ్.**

# లోక్‌సభలో నాలుగు కీలక బిల్లులకు ఆమోదం

**ఐటి, స్పోర్ట్స్ బిల్లులకు సభ మద్దతు**

న్యూఢిల్లీ:విపక్షాల నుంచి సర్‌పై నిరసనలు గందరగోళం నడుమనే లోక్‌సభలో సోమవారం మొత్తం నాలుగు కీలకమైన బిల్లులు ఆమోదం పొందాయి. రెండు ఆదాయపు పన్ను పన్నుల వసూళ్లకు సంబంధించినవి, మరో రెండు క్రీడావిధానాల సంస్కరణల పరిధిలోకి వచ్చేవి. పన్నుల విధింపు సంబంధిత ఇన్‌కం టాక్స్ (నెంబరు 2) ,పన్నుల విధింపునకు సంబంధించిన టాక్సేషన్ లాస్ (సవరణ) బిల్లు ఇప్పుడు సభామోదం దక్కించుకున్నాయి. సోమవారం ఉదయం సభ ఆరంభం కాగానే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రెండు బిల్లులను సభలో ప్రవేశపెట్టారు. దేశంలో అమలులో ఉన్న ఆదాయపు పన్ను బిల్లు 1961 నాటి ఆదాయ పన్ను చట్టం నిబంధనలకు అనుగుణంగా ఉంది. ఈ చట్టాన్ని సవరించి , సరైన విధంగా పటిష్టం చేసేందుకు ఈ నూతన ఆదాయపు పన్ను బిల్లు తీసుకువచ్చారు.ఈ బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందితే పాత చట్టం స్థానంలో కొత్త చట్టం అమలులోకి వస్తుంది. ఆదాయపు పన్ను చట్టం అంశాలను పరిశీలించేందుకు బిజెపి సీనియర్ ఎంపి బైజ్యనాథ్ పాండా సారధ్యంలో ఏర్పాటు- అయిన సెలెక్ట్ కమిటీ- సిఫార్సులను ఈ బిల్లులో పొందుపర్చారు. ఇక పన్నుల విధింపు సంబంధిత బిల్లు పన్నుల వ్యవస్థీకృత పద్ధతులలో మార్పునకు ఉద్దేశించింది. ఈ క్రమంలో ఈ ఏడాది తీసుకువచ్చిన ఫైనాన్స్ యాక్ట్‌ను కూడా సవరించడం జరుగుతుంది. ఈ ఏడాది ఫిబ్రవరి 13వ తేదీన లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఐటి బిల్లు 2025లో పలు మార్పులు చేర్పులను సెలెక్ట్ కమిటీ- సిఫార్సు చేసింది. ఇవి కూడా ఇప్పటి తాజా బిల్లులో చేరాయి. బీహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ సర్‌పై ప్రతిపక్షాలు సభలో తీవ్రస్థాయిలో నిరసనలు వ్యక్తం చేయడంతో సభా కార్యక్రమాల దశలో గందరగోళం ఏర్పడిన దశలోనే ఈ రెండు బిల్లులు ఆమోదం పొందినట్లు- సభాధ్యక్ష స్థానం నుంచి ప్రకటన వెలువడింది. ప్రతిపక్షాల ప్రాతినిధ్యం అంతకు ముందటి చర్చ పక్రియ లేకుండానే ఈ బిల్లు ఆమోదం పొందింది.క్రీడా విధానానికి సంబంధించిన అత్యంత కీలకమైన నేషనల్ స్పోర్ట్ గవర్నెస్ బిల్లును , నేషనల్ యాంటీ- డోపింగ్ సవరణ బిల్లును సోమవారం లోక్‌సభ ఆమోదించింది. సర్‌పై ప్రతిపక్షాల తీవ్ర నిరసనల నడుమనే ఈ బిల్లులు సభా సమ్మతి దక్కించుకుంది. స్వాతంత్ర్యం÷-ర వచ్చిన తరువాత దేశంలో క్రీడా విధాన సంస్కరణల దిశలో తీసుకువచ్చిన బిల్లు ఇదే అని క్రీడల మంత్రి మనుసుఖ్ మాండవీయ తెలిపారు. క్రీడా రంగంలో ఏకైక సంస్కరణల అడుగు అని స్పందించారు. ఈ రెండు క్రీడా బిల్లులతో జవాబుదారి , సరైన న్యాయం, సుపరిపాలనకు వీలేర్పడుతుంది. క్రీడా సమాఖ్యలు సముచితంగా వ్యవహరించేందుకు వీలేర్పడుతుందని మంత్రి తెలిపారు. బిల్లులు సభలో ప్రవేశపెట్టిన సమయంలో సభలో ప్రతిపక్ష నాయకులు ఎవరూ లేరు. దేశ క్రీడా యవనికలో గణనీయ పరిణామానికి దారితీసే ఈ బిల్లుల దశలో ప్రతిపక్షాలు సభలో లేకపోవడం దురదృష్టకరం అని మంత్రి వ్యాఖ్యానించారు.

## పాతపద్ధతిలోనే పదోతరగతి పరీక్షలు విద్యాశాఖ వెల్లడి

హైదరాబాద్: పదో తరగతిలో ఇంటర్నల్ మార్కులు ఉన్నాయా? లేదా? అనే అంశంపై రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొన్న విషయం తెలిసిందే. అయితే ఈ ఉత్కంఠకు విద్యాశాఖ తెరదించింది. పాత పద్ధతిలోనే పదో తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు- వెల్లడించింది. ఇంటర్నల్ మార్కులను తొలగిస్తూ గత ఏడాది నవంబర్‌లో ప్రభుత్వం జివొ జారీ చేసింది. అయితే ఇటీ-వలే ఢిల్లీలోని జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి (కఈఊ÷) నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఈ నిర్ణయంపై ప్రశ్నలు తలెత్తాయి. దీంతో విద్యాశాఖ అధికారులు పునరాలోచనలో పడ్డారు.

దాదాపు 5 లక్షల మంది విద్యార్థులు కూడా ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూశారు. దీంతో పాత విధానాన్నే కొనసాగిస్తూ (÷ుషర ఈశె ఊశప) ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పాత విధానం ప్రకారమే 20 శాతం ఇంటర్నల్ మార్కులు ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. పదో తరగతి పరీక్షల్లో 80 శాతం ఎక్స్‌టర్నల్ మార్కులు, 20 శాతం ఇంటర్నల్ మార్కులు కేటాయించనున్నట్లు- విద్యాశాఖ తెలిపింది. ఈ మేరకు విద్యాశాఖ సంచాలకులు ఆదేశాలు జారీ చేశారు.

## ఇడి విచారణకు హాజరైన రానా

హైదరాబాద్: బెట్టింగ్ యాప్ ప్రమోషన్ కేసులో సినీ నటుడు దగ్గుబాటి రానా సోమవారం ఇడి విచారణకు హాజరైయ్యారు. బషీర్‌బాగ్‌లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ప్రాంతీయ కార్యాలయంలో అధికారులు రానాను సుమారు నాలుగు గంటలపాటు- విచారించారు. విచారణ అనంతరం రానా మీడియాతో మాట్లాడకుండానే వెళ్లిపోయారు. అయితే ఈ కేసులో రానా బ్యాంకు లావాదేవాలపై అధిరాకారులు విచిరించినట్లు- తెలుస్తోంది. బెట్టింగ్ యాప్ ప్రమోషన్లకు తీసుకున్న పారితోషకం ఇతర వివరాలపై ఇడి అధికారులు రానాను ప్రశ్నించినట్లు- తెలిసింది. రానా తన బ్యాంకు సంబంధించిన లావాదేవీల వివరాలు అధికారులకు అందించారు. బెట్టింగ్ యాప్ కేసులో మనీలాండరింగ్ జరిగిందనే కోణంలో ఇడి వరుసగా నిందితులను విచారిస్తోంది. ఇప్పటికే నటు-లు ప్రకాష్ రాజ్, విజయ్ దేవరకోండ, తాజాగా రానాను విచారించగా, రేపు నటి మంచులక్ష్మిని సైతం ఇడి అధికారులు విచారించనున్నారు. ఇప్పటికే విచారణకు రావాలని మంచు లక్ష్మికి అధికారులు నోటీ-సులు జారీ చేశారు. బెట్టింగ్ యాప్‌పై నటు-లు, టివీ హోస్ట్‌లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు 29 మందిపై రాష్ట్రంలోని పలు చోట్ల పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుల ఆధారంగా ఇడి రంగంలోకి దిగింది.

## ఆక్వాకల్చర్ రంగంలో సాంకేతిక ఆధారిత రుణం

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ ఆక్వాకల్చర్ రంగంలో సాంకేతిక ఆధారిత రుణ సౌకర్యాలకు నాంది పలుకుతూ, నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ నాబార్డ్ మరియు ఆంధప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ (ఏపీజీబీ)లు ఆక్వా ఎక్స్ఛేంజ్ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. సోమవారం విజయవాడలో జరిగిన ఈ ఒప్పందం కింద రొయ్యల సాగుదారులకు ఐఓటీ- పరికరాల వినియోగంతో కూడిన ప్రత్యేక రుణ మోడల్‌ను పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయనున్నారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాబార్డ్ ఉప మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏ.కె. సూద్ హాజరయ్యారు. నాబార్డ్ ఆంధప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయ చీఫ్ జనరల్ మేనేజర్ (సీజీఎం) శ్రీ ఎం.ఆర్. గోపాల్, ప్రధాన కార్యాలయ సీజీఎంలు శ్రీ మణికుమార్, డాక్టర్ ఏ.వి. భవానీ శంకర్, ఏపీజీబీ ఛైర్మన్ శ్రీ ప్రమోద్‌కుమార్ రెడ్డి, శ్రీమతి రేణు నాయర్, జనరల్ మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అలాగే ఆక్వా ఎక్స్ఛేంజ్ సీఈఓ పవన్ కృష్ణ కొసరాజు పాల్గొన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా రొయ్యల సాగుదారులను తక్కువ వడ్డీ రేట్లతో అధికారిక రుణ వ్యవస్థలోకి తీసుకువస్తూ, అనధికార రుణాలపై ఆధారాన్ని తగ్గించనున్నారు. ఐఓటీ- పరికరాల వాడకంతో నీటి నాణ్యత, ఆహార వినియోగం, వ్యాధి నియంత్రణ వంటి అంశాలను తక్షణమే పర్యవేక్షించవచ్చు. ఇది ఉత్పాదకతను పెంచి, ప్రమాదాలను తగ్గించి, సాంకేతిక ఆధారిత స్థిరమైన ఆక్వాకల్చర్‌కు సహకరిస్తుంది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, భారత రొయ్యల ఎగుమతుల్లో కీలక స్థానంలో ఉన్న ఆంధప్రదేశ్ ఆక్వాకల్చర్ రంగ సామర్థ్యాన్ని మరింతగా విస్తరించేందుకు సాంకేతికతను, సంస్థాగత మద్దతును సమన్వయంతో వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో మరోమారు భారీ వర్షం



హైదరాబాద్:హైదరాబాద్ నగరంలో భారీ వర్షం కురుసింది. సాయంత్ర నల్లని మేఘావృతం ఆవరించింది నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం దంచికొటటింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, అమిర్‌పేట్, ఎస్ఆర్‌నగర్, ఎర్రగడ్డ, మూసాపేట్‌లో భారీ వర్షం పడుతుంది. కుత్బుల్లాపూర్, ఎల్బీనగర్, ఉప్పల్‌లో మోస్తారు వర్షం కురిసినట్లు- సమాచారం. వర్షాలతో ఎక్కడికక్కడ మెట్రో స్టేషన్లు కిక్కిరిసిపోయాయి. రహదారులన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. వర్షాల నేపథ్యంలో మాన్సూన్ బృందాలు అప్రమత్తమయ్యాయి. ప్రజలు బయటకు రావద్దని మరోమారు హెచ్చరికలు చేశారు. వచ్చే నాలుగైదు రోజులు భారీ అతి భారీ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశమున్న క్రమంలో జిల్లా యంత్రాంగంతో పాటు హైదరాబాద్ అధికారులను అలర్ట్ చేసింది వాతావరణ శాఖ. భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది వాతావరణ శాఖ.అక్కడక్కడ భారీ అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. వర్షాలు కురిసే సమయంలో అత్యవసరమైతే తప్ప బయటికి వెళ్ళద్దని సూచించింది.ఇప్పటికే జిహెచ్ఎంసి హైడ్రా మాన్సూన్ డిఆర్ఎఫ్, పోలీస్, ట్రాఫిక్ కి ముందస్తు హెచ్చరికలు జారీ చేసింది వాతావరణ శాఖ. ముప్పు ప్రాంతాలు, లోతట్టు- ప్రాంతాలు, మూసి పరవాహక ప్రాంతాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ సూచించింది. రానున్న నాలుగైదు రోజులపాటు- హైదరాబాద్ తో పాటు- తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతం కొనసాగుతున్న ఉపరిత ఆవర్తనం కారణంగా వర్షాలు కురుస్తున్నాయని.. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. బుధవారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని... దీంతో 13వ తేదీ నుంచి రాష్ట్రంలో వర్షాల తీవ్రత పెరిగే అవకాశం ఉందని తెలిపింది. 13, 14 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. 14వ తేదీ ఒకటి రెండు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది ఐఎండీ. ఇదిలా ఉండగా.. ఇవాళ భారీ వర్షాలు కురుస్తున్న క్రమంలో ఐదు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. హైదరాబాద్ లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని.. మిగతా అన్ని చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది ఐఎండీ. ఈ క్రమంలో మంగళవారం 12 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని..

13, 14 తేదీల్లో హైదరాబాద్ లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

# ఉచిత బస్సు ప్రయాణానికి సన్నాహాలు

**మార్గదర్శకాలు విడుదల చేసిన ప్రభుత్వం**

**ఐటి కార్డు చూపి నిర్దేశిత బస్సుల్లో ప్రయాణం**

**ఆగ్స్ 15 నుంచి ప్రాంభం కానున్న పథకం**




అమరావతి: సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఏపీ వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది.ఒక్కో హామీని అమలు చేస్తూ వస్తున్న కూటమి సర్కార్ ఇప్పుడు కీలకమైన పథకానికి శ్రీకారం చుట్టేందుకు సిద్ధమైంది.. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఈ నెల 15వ తేదీ నుంచి ఉచిత ఆర్టీసీ ప్రయాణం అందుబాటు-లోకి రానుంది... ఇక, స్త్రీ శక్తి స్కీమ్ ఆగస్టు 15 నుంచి ప్రారంభంపై ఉత్తర్వులు జారీ చేసింది ఆంధప్రదేశ్ ప్రభుత్వం.. ఐదు రకాల బస్సుల్లో రాష్ట్రం అంతా మహిళలు ఉచితంగా ప్రయాణం చెయ్యచ్చు. పల్లె వెలుగు. అల్ట్రా పల్లె వెలుగు... సిటీ- ఆర్డినరీ.. మెట్రో.. ఎక్స్ ప్రెస్‌లో ప్రయాణం చెయ్యచ్చు. ఆంధప్రదేశ్ నివాసులైన మహిళలు, ట్రాన్స్‌జెండర్‌లు - ఐడీ ప్రూఫ్‌తో ఉచిత ప్రయాణానికి అర్హులు.. నాన్‌స్టాప్, ఇంటర్‌స్టేట్, చార్టర్డ్, ప్యాకేజ్ టూర్ బస్సులకు ఈ స్కీమ వర్తించదు.. సప్తగిరి ఎక్స్‌ప్రెస్, అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, స్టార్ లైనర్, అన్ని ఏసీ బస్సులకు ఈ స్కీమ్ నుంచి మినహాయింపు ఇచ్చారు.. స్త్రీ శక్తి' పేరిట ఈ నెల 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. 5 కేటగిరీ బస్సుల్లో ఈ సౌకర్యాన్ని అందించబోతున్నట్లు- ప్రభుత్వం వెల్లడించింది. బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు తగిన గుర్తింపు కార్డు చూపించి ఉచిత ప్రయాణం చేయొచ్చు.తిరుమల-తిరుపతి మధ్య తిరిగే సప్తగిరి బస్సుల్లో ఉచిత ప్రయాణం వర్తించదు. నాన్ స్టాప్, ఇతర రాష్ట్రాల మధ్య తిరిగే అంతర్రాష్ట్ర బస్సు సర్వీసుల్లో ఉచిత ప్రయాణం వర్తించదు. సప్తగిరి ఎక్స్ ప్రెస్, ఆల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, స్టార్ లైనర్, ఏసీ బస్సులకు పథకం వర్తించదు. బస్సుల్లో రద్దీ పెరగనున్న దృష్ట్యా అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. అన్ని బస్సుల్లో సీసీ కెమెరాలు, కండక్టర్లకు బాడీ ఓర్న్ కెమెరాలు ఏర్పాటు- చేయాలని ఆదేశించింది. బస్టాండ్లలో మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఎండీని ఆదేశిస్తూ.. రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే ఉత్తర్వులు జారీ చేశారు. ఇక, మహిళల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ.. మహిళా కండక్టర్లకు బాడీ వార్న్ కెమెరాలు, అన్ని బస్సుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు- చేయనున్నారు.. బస్ స్టేషన్లలో ఫ్యాన్లు, కుర్చీలు, తాగునీరు, టాయిలెట్ సదుపాయాల మెరుగుదలపై ఆదేశాలు ఇచ్చింది ఏపీ ప్రభుత్వం.. అర్హులైన

ప్రయాణికులకు జీరో ఫేర్ టికెట్లు- జారీ చేయనుండగా.. ఆ ఖర్చును ఆర్టీసికి ప్రభుత్వం రీయింబర్స్ చేయనుంది ... రాష్ట్రంలో ఎక్కడ నుండి ఎక్కడి కైనా మహిళలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది.. రాష్ట్రం వ్యాప్తంగా 8,459 బస్సులను మహిళలకు ఉచిత ప్రయాణం పథకం కోసం కేటాయించారు. ఏడాదికి ఈ పథకం అమలు వలన కోసం రూ.1,950 కోట్లు- కేటాయించ నుంది ప్రభుత్వం.. ఇక, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ ఐడీ కార్డు చూపించి ఉచిత బస్సులో మహిళలు ప్రయాణం చేయవచ్చు.. కేబినెట్ భేటీలో ఈ పథకం అమలుపై చర్చించి.. అమోదం తెలిపారు.. అన్ని జిల్లాల్లో ఏర్పాట్లు- మొదలు అయ్యాయి.. జీరో ఫేర్ టికెట్ మహిళలకు ఇస్తారు.. గుర్తింపు కార్డు మాత్రం ప్రయాణ సమయంలో చూపించాలి.. ఆధార్ కార్డు.. ఓటర్ ఐడీ.. రేషన్ కార్డు.. పాన్ కార్డు కొన్ని గుర్తింపు పొందిన కార్డుల్లో ఏదో ఒకటి చూపించాల్సి ఉంటు-ందని స్పష్టం చేశారు.. ఈ పథకం అమలు కోసం మొత్తం ఏపీఎస్ ఆర్టీసీకి 11,500 బస్సులు ఉండగా.. 8,459 బస్సులను మహిళల ఉచిత బస్సు పథకం కోసం కేటాయించింది.. మహిళలకు, చదువుకునే మహిళా విద్యార్థినులకు బస్సుల్లో ఉచిత ప్రయాణంతో ఎంతో ప్రయోజనం పొందనున్నారు.. ఈ ఏడాదికి ఈ పథకం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి 1,950 కోట్లు- నిధులు ఖర్చు చేయనుంది.. ఇప్పటికే ఏపీ ప్రభుత్వం కొత్తగా 700 ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేసింది.. వచ్చే రెండేళ్లలో మరో 1400 బస్సులు కొనుగోలు చేయాలని నిర్ణయించింది.. అలాగే అవసరమైన సిబ్బందిపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టింది ఏపీ ప్రభుత్వం. ఇప్పటి వరకు పథకానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు- చేస్తూ వచ్చిన ప్రభుత్వం.. ఇప్పుడు మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణంపై ఉత్తర్వులు జారీ చేసింది..

# వీధికుక్కలను వెంటనే షెల్టర్లకు తరలించండి

**ఇంకెంతమాత్రం జాప్యం చేయడం సరికాదు**

**తరలింపు ప్రక్రియను అడ్డుకుంటే కఠిన చర్యలు**

**ఢిల్లీ అధికారులకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు**



న్యూఢిల్లీ: దిల్లీ, ఎన్సీఆర్‌లలోని అన్ని వీధి కుక్కల బెడదపై సుప్రీం తీవ్రంగా స్పందించిది. వీటిని వెంటనే షెల్టర్లకు తరలించాలని ఆదేశించింది. అలాగే జంతు ప్రేమికులు ఈ విషయంలో అడ్డుకుంటే సహించేది లేదని తెలిపింది. ఈ పక్రియకు ఆటంకం కలిగించే ఏ వ్యక్తి లేదా సంస్థ అయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సుప్రీం ధర్మాసనం తీవ్రంగా హెచ్చరించింది. 6 వారాల్లోపు వీధి కుక్కలన్నింటినీ పట్టుకోవాలని తెలిపింది. అన్ని కుక్కలను క్రిమిరహితం చేసి శాశ్వతంగా ఆశ్రయాలకు తరలించాలని ఉత్తర్వులో న్యాయస్థానం పేర్కొంది. ఈ విషయంలో ఏ మాత్రం రాజీ లేకుండా ఈ పక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేసింది.వీటిని వెంటనే షెల్టర్లకు తరలించాలని అధికారులకు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. వీధుల్లో కుక్కల బెడద, కుక్కకాటు, రేబిస్ వంటి కారణాల వల్ల మరణాలు పెరుగుతుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ.. ఈ ఆదేశాలు జారీ చేసింది. 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని చెప్పింది. ఈ చర్యలను అడ్డుకోవడానికి ఏవైనా సంస్థలు ప్రయత్నిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. వీధి కుక్కల దాడుల వల్ల దిల్లీ, ఎన్సీఆర్‌ల పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతోందని వస్తున్న వార్తలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ విషయంపై విచారణ కొనసాగిస్తోంది. దీనిపై కేంద్ర ప్రభుత్వ వాదనలు మాత్రమే వింటామని.. తమ ఆదేశాలకు వ్యతిరేకంగా జంతు ప్రేమికులు, ఇతర పార్టీలు, సంస్థలు వేసిన పిటిషన్లను విచారించబోమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టు-కొని ఈ ఆదేశాలు జారీ చేశామని ధర్మాసనం పేర్కొంది. వీలైనంత త్వరగా దిల్లీలోని అన్ని ప్రాంతాల నుంచి కుక్కలను దూర ప్రాంతాలకు తరలించాలని అధికారులను అదేశించింది. వీధికుక్కల తరలింపు ప్రదేశాలపై జస్టిస్ పార్దివాలా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అభిప్రాయాన్ని కోరగా.. ఇందుకోసం ఇప్పటికే ఓ ప్రదేశాన్ని గుర్తించారని తెలిపారు. జంతు హక్కుల కార్యకర్తలు స్టే ఆర్డర్ పొందడంతో ఆ పనులు నిలిచిపోయాయని న్యాయస్థానానికి వివరించారు. దీంతో ఆగ్రహించిన జస్టిస్ పార్దివాలా 'ఆ జంతు ప్రేమికులందరూ కలిసి రేబిస్‌తో ప్రాణాలు కోల్పోయిన వారిని తిరిగి తీసుకురాగలుతారా?' అని ప్రశ్నించారు. వీధి కుక్కలను దత్తత తీసుకోవడానికి కూడా ఎవరికీ అనుమతి ఇవ్వొద్దని అన్నారు. కుక్కల కోసం వెంటనే షెల్టర్లను నిర్మించాలని అధికారులను ఆదేశించారు.

# బ్యాంకుల పరిధిలోనే మినిమమ్ బ్యాలెన్స్ వ్యవహారం

ఈ వ్యవహారం ఆర్‌బిఐ పరిధిలో లేదన్న గవర్నర్ మల్హోత్రా



గాంధీనగర్: బ్యాంకులో ఖాతాదారుల అకౌంట్స్‌లో మినిమమ్ బ్యాలెన్స్ నిబంధన అన్నది ఆయా బ్యాంకులకున్న స్వేచ్ఛ అని, ఇందులో ఆర్‌బిఐ జోక్యం ఉండదని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. బ్యాంకు ఖాతాల్లోని కనీస నిల్వల అంశంపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పందించారు. మినిమమ్ బ్యాలెన్స్ ఎంత ఉండాలనేది పూర్తిగా బ్యాంకుల నిర్ణయమని చెప్పారు. దీనిపై ఆర్‌బీఐ నియంత్రణ ఏదీ ఉండదని పేర్కొన్నారు. కనీస బ్యాలెన్స్ పరిమితిని ఐసీఐసీఐ బ్యాంక్ గరిష్ఠంగా రూ.50 వేలకు పెంచిన సంగతి తెలిసిందే. దీనిపై విమర్శలు వ్యక్తమవుతున్న వేళ గుజరాత్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమం పాల్గొన్న సందర్భంగా ఆర్‌బిఐ గవర్నర్ మీడియాతో మాట్లాడారు. కనీస సగటు- బ్యాలెన్స్ ఎంత ఉండాలి అనే నిర్ణయం ఆర్‌బీఐ బ్యాంకులకే వదిలేసింది. కొన్ని బ్యాంకులు రూ.10వేలు నిర్ణయిస్తాయి. మరికొన్ని రూ.2 వేలు ఉంచుతాయి. కొన్ని కనీస బ్యాలెన్స్ నిబంధనను ఎత్తివేశాయి. ఈ అంశం ఆర్‌బీఐ నియంత్రణ పరిధిలోకి రాదని సంజయ్ మల్హోత్రా స్పష్టం చేశారు.

పొదుపు ఖాతాల్లో కనీస నిల్వ లేనిపక్షంలో విధిస్తున్న అపరాధ రుసుమును ఇటీవల కొన్ని బ్యాంకులు ఎత్తివేస్తుండగా, ఐసీఐసీఐ బ్యాంక్ మాత్రం అందుకు భిన్నంగా ఖాతాదార్లకు షాకిచ్చింది. సేవింగ్స్ అకౌంట్లోల కనీస నిల్వ మొత్తాన్ని భారీగా పెంచేసింది. ఆగస్టు 1 తర్వాత ఖాతా తెరిచిన వారికే ఇది వర్తించనుంది. మెట్రో, అర్బన్ ప్రాంతాల్లో ఖాతాదార్లు కనీసం రూ.50,000 నిల్వ ఉంచాలి. గతంలో ఈ మొత్తం రూ.10,000గా ఉండేది. ఇప్పుడు ఏకంగా 5 రెట్లు- పెంచేసింది. సెమీ అర్బన్ ఖాతాదార్ల కనీస నిల్వ మొత్తాన్ని రూ.5,000 నుంచి రూ.25,000కు, గ్రామీణ ఖాతాదార్లకు రూ.2,500 నుంచి రూ.10,000కు సవరించింది. కనీస నిల్వ లేనిపక్షంలో ఛార్జీలు కనీస నిల్వకు ఎంత తక్కువ మొత్తం ఉంటు-ందో దానిపై 6 శాతం లేదా రూ.500 ఏది తక్కువైతే అది చెల్లించాల్సి ఉంటుందని ఐసీఐసీఐ బ్యాంక్ వెల్లడించింది.

అయితే దీనిపై తీవ్రస్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# పకడ్బందీ ప్రణాళికతో కరీంనగర్ అభివృద్ధి మానేరు రివర్ ఫ్రంట్

**మంత్రి శ్రీధర్ బాబు**

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



నగరంలో మిగిలిపోయిన పనులు పూర్తి చేసేందుకు కార్యాచరణశాతవాహన యూనివర్సిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి.ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు.ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలతో కలిసి పలు అభివృద్ధి పనుల ప్రారంభం.

సుడా వాణిజ్య భవన సముదాయ నిర్మాణం, ఐడిఎస్ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ ఆధునీకరణ పనులకు శంకుస్థాపన.

పకడ్బందీ ప్రణాళికతో కరీంనగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, ఒక మాడల్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్ లోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన సుడా వాణిజ్య భవన సముదాయ నిర్మాణం, ఐడిఎస్ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ ఆధునీకరణ పనులకు మంత్రి శ్రీధర్ బాబు, ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,

మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ హాజరయ్యారు. దాదాపు 4.79 కోట్లతో మౌలిక వసతుల కల్పన. ఆధునీకరణ పనులు చేపట్టనున్నారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. కరీంనగర్ నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. నాలుగు కోట్లతో సుడా వాణిజ్య భవన నిర్మాణాన్ని చేపడుతు న్నామని తెలిపారు. ప్రస్తుతం రెండు కోట్లు మంజూరు అయ్యాయనీ, వాటితో పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఐడిఎస్ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ పనులు 79 లక్షలతో చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధి పనులకు సంబంధించిన పనులు నాణ్యతతో చేపట్టేలా అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ జరపాలని సూచించారు. పనులు వేగవంతంగా చేపట్టి త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో నగరంలో మిగిలిపోయిన పనులకు ఒక ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామనీ, ఆ పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చూస్తామన్నారు. అదేవిధంగా కరీంనగర్ కు తలమానికంగా నిలిచే మానేర్ రివర్ ఫ్రంట్ పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కరీంనగర్ శాతవాహన యునివర్సిటీ లో తాము ఏర్పాటు చేసిన గ్రూపులతోనే యూనివర్సిటీ రన్ అయిందనీ, తమ ప్రభుత్వం వచ్చాక శాతవాహన యూనివర్శిటీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, మహేశ్వర్ మాజీ ఎమ్మెల్యేలు ఆరెపల్లి మోహన్, మృత్యుంజయం, జిల్లాఅధికారులు, , మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# వాహనాలు తనిఖీ చేపట్టిన శ్రీశైలం సీఐ ప్రసాదరావు

**ఉదయం న్యూస్ రాజు**
**శ్రీశైలం**



నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా, ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ గారి ఆదేశాల మేరకు శ్రీశైలం నందు సీఐ ప్రసాదరావు గారి ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేపట్టి, డ్రంక్ అండ్ డ్రైవ్, సీట్ బెల్ట్ ధరించని, హెల్మెట్ లేనివారికి,ట్రిపుల్ రైడింగ్,నెంబర్ ప్లేట్ లేని వాహనాలు మొదలైన వాటిని తనిఖీ చేసి ఫైన్ వేశారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఆత్మకూరు సహకార సంఘం సొసైటీ చైర్మెన్ ఏ. షాబుద్దీన్ ఎన్నిక

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



నియోజకవర్గంలోని వ్యవసాయ సహకార సంఘం సొసైటీలకు త్రిసభ్య కమిటీ నామినేటెడ్ పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 468 సొసైటీలకు ఛైర్మనతో పాటు మరో ఇద్దరు సభ్యులను నియమిస్తూ ప్రభుత్వ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ కార్యాలయం నుంచి జీవో విడుదలైంది. అందులో శ్రీశైలం నియోజకవర్గంలో ఆత్మకూరు సహకార సంఘం సొసైటీ చైర్మనగా ఎ.షాబుద్దీన్ , సభ్యులుగా రమేష్ ప్రవీణ్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి, సీఎం చంద్రబాబు నాయుడు కి మంత్రి లోకేష్ కు ధన్యవాదములు తెలిపారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలి

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు ఎట్టి పరిస్థితులలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తూ ఎన్నికలకు వెళ్లాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నాం. 18 బిసి సంఘాల సమావేశం జరిగింది. ప్రభుత్వం ఘర్షణ వైఖరితో కాకుండ ప్రత్యామ్నాయ పద్ధతి ఆలోచించి రిజర్వేషన్లు పెంచే మార్గాలు ఆలోచించాలి.

కేంద్రంపై యుద్ధం ప్రకటించి ధర్నాలు చేస్తే సరిపోదు. బీ సంఘాలు, ప్రజాసంఘాలు చేయవలసిన కార్యక్రమం బీసీ రిజర్వేషన్లు సాదించాలంటే, పాసుకూలంగా కేంద్రంలో ఉండి అఖిలపక్షంతో అన్నీ రాజకీయ పార్టీలతో మాట్లాడి పరిష్కరించాలి – సాధించాలి. కేంద్రంలో ఘర్షణ వైఖరితో ఉండడం, కేంద్ర మంత్రులను విమర్శించడం లాంటి చర్యలు రిజర్వేషన్లు సాధించడానికి ఎలా సాధ్యం ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రిజర్వేషన్ సాధించడానికి మార్గాలు పితకాలి ఘర్షణ వైఖరి కాదు. అవుతుంది.

కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి ఇష్టం లేక సమస్య ఎక్కడారి పట్టించడానికి ప్రయత్నం చేస్తుంది. కేంద్రంపై వ్యతిరేక ప్రచారం చేస్తుందని ప్రజలు భావిస్తున్నారు. కేంద్రంపై నెట్టి తప్పించుకొని ప్రయత్నం చేస్తుంది.

స్థానిక సంస్థల ఎన్నికలు జరిపే అధికారం ఎవరికి యుంది. రాజ్యాంగం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి యుంది. బీసీ రిజర్వేషన్లు కూడా నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి యుంది.

42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కామారెడ్డి డిక్లరేషన్ ఎవరు చేసారు. కాంగ్రెస్ చేసింది. అమలు చేసే భాద్యత కాంగ్రెసుది. బిజెపి పై పెట్టి తప్పించుకొనే ఆలోచన మానుకోవాలి. అన్ని పార్టీల మద్దతు కూడా తీసుకొని 42 శాతం రిజర్వేషన్ సాదించాలి,

రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 డి6, టి6, ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది కావున అసెంబ్లీ చట్టం చేశాడు జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు ఏమైనా న్యాయమైన సమస్యలు భావిస్తే సుప్రీంకోర్టుకు ఎవరైనా వెల్లిన బీసీలు, కేసులు గెలిచే అవకాశం ఉంది ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి అసెంబ్లీ చట్టం చేశారు అలాగే సుప్రీంకోర్టు అగ్ర కులకు 10శాత్తం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది. చట్ట ప్రకారమైన న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుంది.

ఎందుకంటే రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమైన చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు ఏమీ లేవు కేసు బలంగాయుంది. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు అసెంబ్లీలో చట్టం చేశారు జీవో తీయకుండా కోర్టు కొట్టి వేస్తుందని ఊహాగానాలతో పెండింగ్లో పెట్టారు. జీవో తీసి ముందుకు వెళ్ళాలి. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు, సి. రాజేందర్, భూపేష్ సాగర్, రమాదేవి, నిఖిల్, ప్రవీణ్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లను అరెస్టు చేయడం హేయమైన చర్య.

**ఉదయం న్యూస్ వనపర్తి**



దొంగ ఓట్ల తొలగింపు పై గళమెత్తి పూర్తిస్థాయిలో నిరూపించి వాటిని తొలగించాలని నేడు ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లను అరెస్టు చేయడం హేయమైన చర్య అని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారరాసోమవారం హైదరాబాదులోని గాంధీభవన్లో ప్రత్యేకంగా నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించారుఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారుదొంగ ఓట్లతో అధికారంలోకి వచ్చిన బిజెపి వెంటనే దొంగ ఓట్లను తొలగించాలని కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ గత పది రోజుల క్రితం డిమాండ్ చేశారు

రాహుల్ గాంధీ చేసిన డిమాండ్ నిరాధారమని చేతనైతే నిరూపించాలని %ఎయిజూ% ప్రభుత్వం నోటీసులు జారీ చేసిందిఅందుకు స్పందించిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు బీహార్, మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, ముంబై తో పాటు దేశవ్యాప్తంగా ఉన్న దొంగ ఓట్ల జాబితాను వారు బహిర్గతం చేసి నేడు ఢిల్లీలో దొంగ ఓట్లను తొలగించాలంటూ శాంతియుత మార్గం నిరసన చేపట్టగా వారిని అరెస్టు చేయడం హేయమైన చర్యఅని ఎమ్మెల్యే మేఘారెడ్డి ఖండించారు%దీజ% వ్యతిరేక పార్టీ అయిన %దీజీ దీజ% బిల్లుకు కూడా ఇవ్వడం లేదన్నారు ఇలాంటి అరెస్ట్ లకు రాహుల్ గాంధీ భయపడే వ్యక్తి కాదని %ఎశ్రీఖ% తెలిపారుప్రతిపక్షాల మద్దతుతో గద్దెనెక్కిన ప్రభుత్వం బిజెపి అని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు అవుతుందని అప్పుడు రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని ఆయన అన్నారు ఈ రోజు గాంధీభవన్ లో నిర్వహించిన ప్రజాప్రతినిధుల ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించామన్నారులిబివచ్చిన వినతులలో ఎక్కువగా అవసరాల కోసం మే వచ్చాయని పేర్కొన్నారుగత పది ఏళ్లలో సంవత్సరానికి 50 ఇందిరమ్మ ఇళ్లు, కొన్ని రేషన్ కార్డులు ఇచ్చిన ఇంత డిమాండ్ ఉండేది కాదని %మీూ% అన్నారుహైడ్రా పై అవక్కులు చేవాక్కులు చేసి, కెటిఆర్, హరీష్ రావ్ లు నేడు మాట్లాడడం లేదు ఎందుకని ప్రశ్నించారు.నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.మహిళా సాధికారత కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందన్నారు, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులుగా, ఆర్టీసీ బస్సుల్లో భాగస్వామ్యం, వడ్డీ లేని రుణాలు లాంటి అనేక పథకాలలో మహిళలను భాగస్వామ్యం చేసి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలో రాష్ట్ర పూర్వక అభివృద్ధికి ముఖ్యమంత్రి నుముల రేవంత్ రెడ్డి కహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారులి

# వైయస్సార్ కడప జిల్లా వేద దేవుడే బ్రహ్మా......

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



వైయస్సార్ కడప జిల్లా లోని వల్లూరుమండలం

%అత్యంత ప్రసిద్ధి చెందిన దక్షిణ కాశీ, పంచ నదీ క్షేత్రం పుష్పగిరి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ గోడకు ఉన్న శిల్పం వేద దేవుడు బ్రహ్మ అని రచయిత,చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ సోమవారం తెలిపారు. బ్రహ్మ విష్ణు నాభి నుంచిఉద్భవించారన్నారు.

స్వయంభు,విరించి,ప్రజాపతి అను ఇతర నామాలు బ్రహ్మదేవునికి ఉన్నాయని తెలిపారు. ఆయన ఆవాసం బ్రహ్మలోకం, ఆయుధం బ్రహ్మాస్త్రం, బ్రహ్మ శిరాష్ట్రం, వాహనం హంస అని చెప్పారు.బ్రహ్మ దేవుని భార్య సరస్వతి లేదా గాయత్రి అన్నారు. వీరి పిల్లలు అగ్ని ,అంగీరీసుడు, అత్రి,భృగువు,చిత్రగుప్తుడు,దక్షుడు, జాంబవాన్, కామదేవుడు, కృతువు, మరచి,నారదుడు, పులహ, పులస్త్య, శతరూప, స్వయంభువ అని వివరించారు.ఇతరదేవుళ్లకుఆలయాలుఉన్నాయన్నారు.కానీబ్రహ్మదేవునికి లేవని తెలిపారు. ఉన్నా చాలా తక్కువగా ఉన్నాయని వెల్లడించారు. ఒక కథ ఎందుకు లేవని చెబుతుందని ఆ కథ ప్రకారం ఒకసారి బ్రహ్మ ,విష్ణువులకు తామిద్దరిలో ఎవరు గొప్ప అనే సందేహం వచ్చిందనన్నారు. ఆ సందర్భంలో శివుడు అగ్నిస్తంభలింగాకృతిలో ప్రత్యక్షమై తన ఆద్యంతాలు ఎవరుముందుగాగుర్తించగలరో వారే గొప్పవారని తెలిపారు. బ్రహ్మ లింగానికి పై వైపు, విష్ణువు కింది వైపు అన్వేషిస్తూ వెల్లారని చెప్పారు. విష్ణుమూర్తి తిరుగొచ్చి ఈశ్వరుని అంతం తానుకనుగొనేలేకపోయానని ఒప్పుకున్నారని వివరించారు. కానీ బ్రహ్మదేవుడు శంకరుని కనుగొన్నాననిమొగలిపూవు,గోవులతో అబద్ధ సాక్ష్యం చెప్పించారని తెలిపారు. దాంతో ఆ పరమేశ్వరుడు నీకుభూలోకంలోఆలయాలు, నోములు ,పూజలు ఉండవంటూబ్రహ్మదేవని శవించాడనివివరించారు.రాజస్థాన్ పుష్కర్,ఆంధ్రప్రదేశ్ చేబ్రోలులో బ్రహ్మకు ఆలయాలుఉన్నాయన్నారు.బ్రహ్మదేవునికి నాలుగు ముఖాలు,నాలుగు చేతులు ఉంటాయని తెలిపారు. ఒక చేతిలో కమలం సృష్టికి ప్రతికనీ, మరొక చేతిలో వేద పుస్తకం జ్ఞాన%శీ%,విద్యకు చిహ్నమని , ఇంకొక చేతిలోఅక్షమాల(రుద్రాక్ష మాల) తపస్సు, ధ్యానానికి ప్రతికని, మరొక చేతిలో జపపాత్ర పూజ,ప్రార్ధనలకు ఉపయోగించే పాత్రని వెల్లడించారు. బ్రహ్మదేవుడు ఎరుపు (బంగారు) రంగు గడ్డం కలిగి ఉంటారన్నారు. బ్రహ్మ కమలం మీద కూర్చొని ఉంటారని కానీఈ శిల్పంలో బ్రహ్మ నిలబడి నట్లుగా ఉన్నారని తెలిపారు.మూడు ముఖాలు స్పష్టంగా ఆనాటి శిల్పులు చెక్కారని , ఒకచేతిలోఅక్షమాలపట్టుకున్నట్లు ,మరొకచెయ్యిఅభయమిస్తున్నట్లు, ఇంకొక చేతిలో కమలం పట్టుకున్నట్లు, మరొకచెయ్యినడుంపైవేసుకున్నట్లు చాలా అందంగా శిల్పనైపుణ్యాన్ని శిల్పిప్రదర్శించారని చెప్పారు. తలపై కిరీటుం, మెడలో ఆభరణాలు, నడుంనుంచి

# బిఆర్ఎస్ "ముందుకెళ్తోందా" కిందకా?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



అమెరికాలో చదువుకున్నంత మాత్రాన నాయకుడు కాదు ముందు చక్కగా పార్టీ నడుపుకోవాలి. డబ్బులిచ్చి ఇంట్లో ఆడవాళ్లను తిట్టించడం నాయకత్వం కాదు, ఇటీవల బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఆదివారమే బీజేపీలో చేరిన గువ్వల బాలరాజు చేసిన వ్యాఖ్యలు ఇవి. ఆయన చాలా గౌరవంగా రాజీనామా లేఖ రాశారు. కేసీఆర్ చాలా అవకాశాలు ఇచ్చారన్నారు. కానీ ఆయన బీజేపీలో చేరాలని నిర్ణయించుకోవడంతో బీఆర్ఎస్ సోషల్ మీడియా ఆయనతో పాటు ఆయన భార్యపైనా కామెంట్లు చేయడం ప్రారంభించారు. అంతే కాదు గువ్వల బాలరాజును బచ్చాగాడని విమర్శించడం ప్రారంభించారు. దాంతో ఆయన కూడా ఆ తీరులో రెస్పాండ్ కావాల్సి వచ్చింది.ఓ నేత పర్మినెంట్ గా ఒకే రాజకీయ పార్టీలో ఉండటం ఇప్పటి రాజకీయ పరిస్థితుల్లో అసాధ్యం. తనకు ఉన్న పార్టీలో భవిష్యత్ లేదనుకున్నప్పుడు ఖచ్చితంగా దారి చూసుకుంటారు. ఆ లీడర్ వల్ల పెద్దగా ఉపయోగం లేదని అనుకున్నప్పుడు ఆ పార్టీ అతను పోతే పోయాడని లైట్ తీసుకోవాలి. రాజకీయంగా విమర్శలు చేయవచ్చు కానీ వ్యక్తిగతంగా తీసుకుని తిట్లు, హెచ్చరికలు, బెదిరింపులు చేయడం మాత్రం రివర్స్ అవుతుంది.ఇప్పుడు బాలరాజు విషయంలో అదే జరుగుతోంది.

అగ్లీకి మారిపోయిన బీఆర్ఎస్ సోషల్ మీడియా,సోషల్ మీడియాతో దున్ని పారేయవచ్చన్న ఓ భయంకరమైన ఆలోచనలో బీఆర్ఎస్ కొత్త నాయకత్వం ఉంది. కొంతమందిని హైర్ చేసుకుని.. తమను వ్యతిరేకించే వారందరిపైనా బూతులందుకోవడం. వాళ్లను తిట్టి ఆ వీడియోలు ప్రసారం చేయడం అనేది ఓ రోగంగా మారింది. ఏమీ జరగని దగ్గర ఏదో జరిగిపోయిందని ప్రచారం చేసేసి సంతృప్తి పడటం ఇందులో ఓ విధానం. సోషల్ మీడియాను ఫాలో అయ్యే వాళ్లు బీఆర్ఎస్..సోషల్ మీడియా టీంను.. వైసీపీ సోషల్ మీడియా టీంతో పోలుస్తున్నారు. వాళ్ల వల్ల ఒక్క ఓటు అదనంగా రాకపోగా.. ఘోరమైన ట్వీట్ల వల్ల అసలు ఫ్యాన్స్ కూ చిరాకొస్తుంది. ఇప్పుడు బీఆర్ఎస్ సోషల్ మీడియా ఆ స్థాయికి చేరిపోయింది.

గ్రౌండ్ లెవల్ పోరాటాలేం చేశారు?

ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ ఇప్పటి వరకూ గ్రౌండ్ లెవల్లో చేసిన పోరాటం ఏమీ లేదు. ముఖ్యంగా ప్రజల కోసం చేసిందేమీ లేదు. ఏదైనా కార్యక్రమాలు పెడితే.. అవి రాజకీయ కారణాలతో పెడుతున్నారు. పార్టీ సమస్యలపై పెడుతున్నారు. కేసీఆర్ సమస్యల మీద పెడుతున్నారు కానీ, నిఖార్సుగా ఒక్క ప్రజా సమస్య కోసం ఇప్పటి వరకూ పోరాటం చేయలేదు. ఇక ప్రజలు ఎందుకు ఆ పార్టీని పట్టించుకోవాలి? స్పష్టమైన దిశానిర్దేశం లేక బీఆర్ఎస్ ముందుకు వెళ్లిపోగా దిగువకు వెళ్లిపోతోంది.

# బీసీ బిల్లుల అమలు కై రాష్ట్ర ప్రభుత్వం మండ మస్ పిటిషన్ వేయాలి



**జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

బీసీ బిల్లుల అమలు కోసం ప్రజా పోరాటం తో పాటు న్యాయ పోరాటం జరగాల్సి ఉందని, సుప్రీంకోర్టులో మండ మస్ పిటిషన్ వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు డిమాండ్ చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు బీసీలకు 42 శాతం అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్లాలని ప్రభుత్వం ఘర్షణ పద్ధతిలో కాకుండా ఆలోచించి, రిజర్వేషన్లు ను పెంచే న్యాయమార్గాన్ని ఆలోచించాలని, జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు కోరారు. కేంద్ర ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించి ధర్నాలు చేస్తే సరిపోదని, బీసీ సంఘాలు ప్రజా సంఘాల చేయవలసిన కార్యక్రమం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం. కేంద్రంతో సానుకూలంగా ఉండి అఖిలపక్షంతో, అన్ని రాజకీయ పార్టీలతో మాట్లాడి పరిష్కరించి సాధించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బీసీ రిజర్వేషన్ బిల్లులు: రాష్ట్రపతి వద్ద మూడు నెలలుగా పెండింగ్ లో ఉన్నాయి. ఈ బీసీ బిల్లులపై రాష్ట్రపతి ఎలాంటి నిర్ణయం తీసుకోక పోవడం, బీసీ సామాజిక వర్గాల హక్కులకు ఆలస్యం చేస్తుందనే ఆందోళన లను రేకెత్తి స్తోంది.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు అన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడిగా కొండపల్లి చిన్న సుబ్బారావు ప్రమాణ స్వీకారం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ పట్టణ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడిగా కొండపల్లి చిన్న సుబ్బారావు ప్రమాణ స్వీకారం బద్వేల్ పట్టణంలోని అమ్మవారి శాలలో ఆదివారం బద్వేల్ పట్టణ ఆర్యవైశ్య వర్తక సంగం అధ్యక్షుడిగా కొండపల్లి చిన్న సుబ్బారావు ప్రమాణ స్వీకారం చేశారు టిటిడి పాలకమండలి మాజీ సభ్యుడు చిప్పగిరి వెంకట ప్రసాద్ పాల్గొని ప్రమాణం చేయించారు గౌరవ అధ్యక్షుడిగా కె రామచంద్ర వరప్రసాద్ సెక్రటరీగా ఉరిమి శ్రీనివాసులు ట్రెజరరుగా భూపాలం నాగరాజారావు ఉపాధ్యక్షులుగా జూటూరు నాగరాజా దర్శి సుబ్బరాజా మాలేపాటి వెంకటేశ్వరరావు చాటకొండు సత్యనారాయణ ప్రసాద్ కె రవికుమార్
యాదాల కృష్ణమూర్తి ఇతర కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కాటన్ శెట్టి సుధాకర్ గుప్తా ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య పెద్ద సంఖ్యలో ఆర్య వైశ్యులు పాల్గొన్నారు

# తెలుగు గంగ ప్రాజెక్టు అధిక నీరుతో నష్టపోతున్న మిట్టమానపల్లె రైతులను ఆదుకోండి.

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



మైదుకూరు మండలం మిట్టమానుపల్లి గ్రామ పరిధిలో తెలుగు గంగ ఆయకట్టు పొలానికి నీరు అందించే పంట పిల్లకాలవలు లేకపోవడంతో ప్రాజెక్టు ప్రధాన కాలువ నుండి అధికారులు ,పాలకులు అధిక నీరు వదులుతుండడంతో పట్టా భూములు కలిగిన రైతులు పెట్టుకున్న పసుపు ,ఉల్లి పంటలు నష్టపోయారని వెంటనే ప్రభుత్వం విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని రైతు సేవాసమితి జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ అన్నారు ఈరోజు మైదుకూరు నియోజకవర్గ రైతు సేవా సమితి నాయకత్వం మాడిశెట్టి సహదేవుడు, కానగూడూరు రామ్మోహన్, మూలే రామాంజనేయులు తో కలిసి మిట్ట మిట్టమానుపల్లిలో రైతులు నష్టపోవిన పంట పొలాలను పరిశీలించిన రమణ మాట్లాడుతూ తెలుగు గంగ ప్రాజెక్టు పరిధిలోని ఎస్ ఆర్1 ఎస్ ఆర్ 2, బ్రహ్మం సాగర్ కు దాదాపు 20 సంవత్సరాల నుంచి నీరువస్తున్న ఇప్పటివరకు పాలించిన , పాలిస్తున్నఅధికారులు ,పాలకులు ఆయకట్టు రైతుకు సక్రమంగా నీ రు అందించేందుకు కెనాల్స్ సక్రమంగా పూర్తి చేసే ప్రయత్నంచేయకుండా కేవలం సంవత్సరానికి ఒకసారి ,రెండుసార్లు చెరువులకు,కాలువకు గండ్లుకొడుతూ కాలం ఎల్లప్పుడూ సాగిస్తున్నారని అలా కాకుండా ప్రతి ఆయకట్టు రైతు పొలానికి నీరు అందే విధంగా పంట,పిల్ల, కాలువలు ఏర్పాటు చేయాలని, అలాగే శాశ్వత జీఓల ద్వారా జిల్లాలోని
ప్రాజెక్టు పరిధిలోని చెరువులకు నీరు అందే విధంగా
శాశ్వత జీవోలు తెచ్చి ప్రధాన కాలువలకు తూములు ఏర్పాటు చేసి క్రమ పద్ధతిలో చెరువులకు నీరుఅందించే విధంగా చేయాలని రమణ అన్నారు. పై సమస్యల పరిష్కారం కోసం రైతు సేవా సమితి కడప జిల్లాలో రైతులతో ప్రజా సంఘాలతో కలిసి దశలవారీగానిరసన కార్యక్రమాలు నిర్వహిస్తుందని రమణ అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు అరకోటం చిన్న సుబ్బరాయుడు, తోట శ్రీనివాసులు, తోట వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈశ్వరి దేవి ఆలయ నిర్మాణానికి లక్ష విరాళం

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



శ్రీ ఈశ్వరీమాత దివ్యమందిర పునఃనిర్మాణమునకు గాను 1,01,116/- అక్షరాలా ఒక లక్షా, ఒక వెయ్యి, నూటా పదహారు రూపాయలు విరాళం ఈశ్వరీ దేవి మఠం మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ శివకుమార్ స్వాముల వారికి అందజేశారు . ఈ విరాళం అందజేసిన వారిలో
శ్రీ గొర్తి శ్రీనివాస చక్రవర్తి గారు వారి ధర్మపత్ని శ్రీమతి లత
వీరి కుమారులు
శ్రీ గొర్తి నారాయణ రావు గారు
ధర్మపత్ని శ్రీమతి సాయి మమత గారు,
మరియు యశ్వంత్ విక్రమ్
విక్రాంత్ పబ్లిషర్స్, %ఊ
%జిఎన్ఆర్ ఆఫ్ సెట్ ప్రింటర్స్,
విజయవాడ వారు అందజేశారు.వీరికి వీరి కుటుంబ సభ్యులకు
శ్రీ ఈశ్వరీమాత దివ్య అనుగ్రహము ఎల్లవేళలా కలిగి ఉండాలని మఠాధిపతి ఆశీర్వదించారు . ఈ కార్యక్రమంలో ఈశ్వరి దేవి మఠం కార్యనిర్వహణాధికారి బివి జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అప్పుడు రామ్‌గోపాలవర్మ... ఇప్పుడు దేవకట్టా...!?

తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా..సినీ పరిశ్రమకు సంబంధించిన కొంత మంది దర్శకులు, నిర్మాతలు టిడిపి అధినేత చంద్రబాబునాయుడుపై విమర్శనాత్మక లేక జుగుప్సాకర చిత్రాలు తీస్తూనే ఉన్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు టిడిపి అధినేత చంద్రబాబునాయుడును, ఆయన కుమారుడు లోకేష్, వాళ్ల సామాజికవర్గాన్ని కించపరుస్తూ పలు చిత్రాలను వైకాపా మద్దతుదారులు తీసి ప్రజల్లోకి వాళ్లను కించపర్చడానికి యత్నించారు. అప్పట్లో వివాదాస్పద దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ దారుణాతి దారుణంగా వీళ్లద్దరినీ కించపర్చాడు. వీరితో పాటు పవన్‌కళ్యాణ్‌ను కూడా టార్గెట్ చేస్తూ పలు చిత్రాలను నిర్మించారు. అప్పటంటే..వైకాపా అధికారంలో ఉంది కనుక..వాళ్ల ఇష్టారాజ్యంగా చంద్రబాబును, ఆయన కులాన్ని దూషిస్తూ, ఆయన ప్రత్యర్థి అయిన వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిని, ఆయన కుమారుడు జగన్మోహన్‌రెడ్డిలను హీరోలంటూ..చిత్రాలను జనాల మీదకు వదిలేవాళ్లు. చరిత్రను వక్రీకరిస్తూ..వారిని హీరోలుగా, చంద్రబాబును విలన్‌గా పేర్కొంటూ ప్రజల మనస్సుల్లో విషబీజాలు నాటడానికి వాళ్లు తమ వంతు పాత్ర పోషించారు. తాజాగా దేవకట్టా అనే దర్శకుడు తీసిన మయసభ వెబ్‌సిరీస్ కూడా అదే విషబీజాలను నాటడానికే..నిర్మించారని టిడిపి కార్యకర్తలు మండిపడుతున్నారు. ఇటీవల ఆయన షో మయసభలో రాజశేఖర్‌రెడ్డి, ఆయన తండ్రి రాజారెడ్డిలు ఉదాత్తమైన వ్యక్తులుగానూ, చంద్రబాబును క్యారెక్టర్ లేని వ్యక్తిగా అబూతకల్పలను జోడించి...లేనివి ఉన్నట్లు కథలు అల్లారని వారు ఆరోపిస్తున్నారు. చంద్రబాబుకు ఓ మహిళకు ప్రేమికులన్నట్లు..ఆయన కడు పేదరికంలో ఉన్నట్లు, రాజశేఖర్‌రెడ్డి ఆయన ఎమ్మెల్యే కావడానికి సహకరించినట్లు, ఎన్నికల్లో 300ఓట్లతోనే చంద్రబాబు గెలిచినట్లు, అలా గెలవడానికి కుయుక్తులు చేశాడన్నట్లు ఇలా ఒకటేమిటి..? ఎన్నో అసత్యాలు, అర్ధసత్యాలతో చంద్రబాబు వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా ఈ సిరీస్‌ను వండివార్చారు.చంద్రబాబుకు స్వతాగా నాయకత్వపు లక్షణాలు లేనట్లు, వ్యక్తిగత క్రమశిక్షణ లేనట్లు ప్రజలు భావించాలనేది ఈ చిత్ర దర్శకుడి ఆలోచన. ఈ చిత్ర దర్శకుడు ఏదో విధంగా చంద్రబాబు కించపర్చడానికి, అదే సమయంలో వై.ఎస్‌ను ఆయన తండ్రిని ఉదాత్తులుగా చూపించడానికి తెగయత్నించారు. కరుడుగట్టిన ఫ్యాక్షన్ లీడర్లు అయిన వారిని హీరోలుగా చూపించడం ఏమిటి..? ఈ సిరీస్‌లో వీరి కుటుంబాన్ని ఎంతగా హైలెట్ చేశారంటే...1978 అసెంబ్లీ ఎన్నికల్లో పాత కాంగ్రెస్ తరుపున దాదాపు 30మంది ఎమ్మెల్యేలు గెలిస్తే..ఈ సిరీస్ లో మాత్రం కేవలం రాజశేఖర్‌రెడ్డి ఒక్కడే గెలిచాడని,అందుకే ఇందిరా కాంగ్రెస్‌లో చేరారని పచ్చి అబద్దాలను ప్రచారం చేస్తున్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు జగన్ తనను తాను హైలెట్ చేసుకోవడానికి రామ్‌గోపాలవర్మను ఉపయోగించుకున్నారు. ఇప్పుడు ఈ దేవకట్టా అనే అతన్ని..వాడుకుంటూ..రాజకీయ ప్రయోజనం పొందేందుకు యత్నిస్తున్నట్లుంది. గత ఎన్నికల్లో ఘోరమైన పరాజయంతో ఇక ఇప్పట్లో తనను నమ్మరని భావించిన జగన్మోహన్‌రెడ్డి ఒక పద్ధతి ప్రకారం మళ్లీ రాజశేఖర్‌రెడ్డిని ప్రమోట్‌చేస్తున్నట్లున్నారు. దానికి ఈ మయసభ వెబ్ సిరీస్‌ను ఎంచుకున్నట్లు కనిపిస్తోంది. రాజశేఖర్‌రెడ్డిని ప్రజల ముందు పెట్టి...తాను చేసిన అవినీతి, అరాచకాలను ప్రజలు మరిచిపోయేలా చేయాలన్నదే ఆయన లక్ష్యం కావచ్చు. ఒకవైపు తన తండ్రిని ప్రమోట్ చేసుకుంటూ..మరోవైపు తన తండ్రి ప్రత్యర్థి, తన ప్రత్యర్థి అయిన చంద్రబాబుపై విషం చిమ్మడమే ఆయన లక్ష్యంగా కనిపిస్తోంది. మొత్తం మీద ఇటువంటి షోల విషయంలో...టిడిఎ4ి అప్రమత్తతో ఉండాల్సిన అవసరం ఉంది. చాప కింద నీరులా...చంద్రబాబు, ఆయన కుమారుడిపై ప్రజల్లో వ్యతిరేకత రావాలనే లక్ష్యంతో తీస్తోన్న ఇటువంటి షోల విషయంలో కఠినంగా ఉండాల్సిన అవసరం ఉంది.

# కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ కలిసిన ఉప్పర్లపల్లె సొసైటీ చైర్మన్ అప్పా వేణుగోపాల్

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



ఉమ్మడి జిల్లాల సహకార బ్యాంకు చైర్మన్ ఎదురూరు విష్ణువర్ధన్ రెడ్డి ను ఉప్పర్లపల్లె సొసైటీ చైర్మన్ అప్పా వేణుగోపాల్ రాయల్ సోమవారం రోజున కర్నూలు నందు ఆయన స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిశారు.ఉప్పర్లపల్లె సొసైటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా ఆయనను కలసి శాలువాతో సన్మానించి పూల బొకేను అందజేశారు.అనంతరం ఉప్పర్లపల్లి సొసైటీ చైర్మన్ అప్ప వేణు మాట్లాడుతూ తుగ్గలి మండలంలో గల సొసైటీల అభివృద్ధి కొరకు కృషి చేయాలని కేడీసీసీ బ్యాంకు చైర్మన్ ను కోరినట్లు ఆయన తెలియజేశారు.అదేవిధంగా రైతుల ప్రయోజనాల కొరకు సొసైటీల నందు కొత్త పథకాలను ప్రవేశపెట్టి వారిని ఆదుకోవాలని ఆయన తెలియజేశారు. రైతులకు అవసరమగు వ్యవసాయ పనిముట్లను సొసైటీలు ద్వారా అందించే కార్యక్రమాలను నిర్వహించాలని చైర్మన్ కోరినట్లు ఆయన తెలియజేశారు. అనంతరం కర్నూలు కేడిసిసి బ్యాంక్ సీఈవో రామాంజనేయులు ను కూడా మర్యాదపూర్వకంగా కలిసినట్లు వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పర్లపల్లి సొసైటీ సీఈవో గిడ్డయ్య, ఉప్పర్లపల్లె టిడిపి సీనియర్ నాయకులు నీలా మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్మశాన వాటికకు వెళ్ళుదారికి కనెక్టివిటీని ఏర్పాటు చేయాలి.

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ( ఏఐకేఎస్), భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ) మైదుకూరు. రైతు సంఘం, సిపిఐ నాయకులు**

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



చాపాడు మండలం ఏటూరు కాలువ దగ్గర ఎన్ హెచ్ 67 నిర్మాణంలో భాగంగా ఎడమవైపున కేసీ కెనాల్ పొలాలకు వెళ్ళు దారికి, విశ్వనాథపురం స్మశాన వాటికకు వెళ్ళు దారికి సర్వీసు రోడ్డు నుండి కనెక్ట్ వీటిని ఏర్పాటు చేయడానికి కేసి కెనాల్ డి. ఈ. చర్యలు తీసుకోవాలని మైదుకూరు కేసీ కెనాల్ డి . ఈ. ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ అన్సర్ భాష గారికి రైతు సంఘం, సిపిఐ నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. శ్రీరాములు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్ మాట్లాడుతూ చాపాడు మండలం ఏటూరు కాలువ ఎడమవైపున పొలాలకు వెళ్ళు దారికి, విశ్వనాథపురం స్మశానానికి వెళ్ళు దారికి ఎన్ హెచ్ 67 వారు సర్వీసు రోడ్డు నుండి కనెక్టివిటీ లేకుండా సర్వీసు రోడ్డును చాలా ఎత్తులో నిర్మించడం వలన పొలాలకు వెళ్ళు రైతులు, స్మశానానికి వెళ్ళు వారు చాలా ఇబ్బందులు పడే పరిస్థితులు ఏర్పడబోతున్నాయని, ఎన్ హెచ్ అధికారులు ఆ విధంగా సర్వీసు రోడ్డు నుండి కనెక్టివిటీ లేకుండా సర్వీసు రోడ్డు నిర్మాణం చేపడతా ఉంటే కేసీ కెనాల్ అధికారులు ఏం చేస్తున్నారని, ఇప్పటికైనా కేసీ కెనాల్ అధికారులు ఎన్ హెచ్ వారితో మాట్లాడి సర్వీసు రోడ్డు నుండి కనెక్టివిటీ ఏర్పాటు చేయడానికి సత్వర చర్యలు చేపట్టవలనని లేనిపక్షంలో రైతు సంఘం, సిపిఐ ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమని హెచ్చరిస్తూ వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మైదుకూరు పట్టణ కార్యదర్శి డి. సుబ్బరాయుడు, మండల సహాయ కార్యదర్శి ఎస్. బాలసుబ్బయ్య, రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు గోశెట్టి రామ్మూర్తి, జి. లక్ష్మయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం( ఏఐటీయూసీ) మైదుకూరు నియోజకవర్గ కార్యదర్శి బి. పీరయ్య, రైతు సంఘం నాయకులు ఎల్. పెంచల్ రెడ్డి, ఆటో యూనియన్ నాయకులు ఎస్ . కరీముల్లా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమంలో.

**కలెక్టర్ దినేష్ కుమార్. కేంద్ర మంత్రిత్వ ప్రాజెక్ట్ ఆఫీసర్ రిషబ్ చతుర్వేది.**

**/అరకులోయ ఉదయం న్యూస్/**



అల్లూరి జిల్లా అరకులోయ మండల కేంద్రంలోని బోసుబెడ పరిధిలో గుడ్ మార్నింగ్ రిసార్ట్స్ లో ఆది కర్మయోగి వర్క్ షాప్ నిర్వహించారు. గిరిజన అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చి జాతీయస్థాయి కార్యక్రమం ఆది కర్మయోగి గ్రామస్థాయి నాయకత్వం పెంపొందించడం ప్రజా కేంద్రీత పాలన బలోపేతం దేశవ్యాప్తంగా 20 లక్షల గిరిజన గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలను తయారు చేయడం లక్ష్యం అని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అల్లూరి జిల్లా ఏ ఎస్ దినేష్ కుమార్ కలెక్టర్ . కేంద్రమంత్రి తో శాఖ రిషబ్ చతుర్వేది .పాల్గొన్నారు. పాలనలో భాగస్వామ్యం గిరిజన సంప్రదాయాలు సంస్కృతికి అనుగుణంగా నిర్ణయాలు ప్రభుత్వ శాఖల సమాన్వయం గిరిజన వ్యవహారాలు గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు అభివృద్ధి జల శక్తి విద్యా అటవీ శాఖలతో కలసిపని శిక్షణ వ్యవస్థ రీజినల్ ప్రెసిడెంట్ ల లబ్ లలో రాష్ట్రస్థాయి మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ జిల్లా మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ. గ్రామస్థాయి కార్యకర్తలకు శిక్షణ. పథకాల అనుసంధానం పిఎం జన్ మన్ యోజన వంటి పథకాలతో కలిపి అమలు గిరిజన ప్రాంతంలో స్థానిక నాయకుల ద్వారా ప్రభుత్వ పథకాలు ప్రతి కుటుంబానికి చేరేలా చేయడం. ఆత్మీయత వ్యవస్థ బద్ధత కలిపిన పాలన అందించడం లక్ష్యంగా పనిచేయడం. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల విద్య శాఖ అధికారులు రెవెన్యూ అధికారులు మండల పరిసత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 108 సిబ్బందికి సౌకర్యాలు సమకూర్చిన ఎన్నారై



**రాయచోటి, ఆగస్టు 11: (ఉదయం ప్రతినిధి)**

108 సిబ్బందికి సంబేపల్లి కు చెందిన ఎన్నారై భూషణం అన్నయ్య సౌకర్యాలను సమకూర్చారు . సంభే పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇటీవల ప్రభుత్వం 108 వాహనాన్ని కేటాయించడం జరిగింది. అయితే ఈ వాహనంలో పనిచేసే సిబ్బందికి ఆసుపత్రి ఆవరణంలో ఎలాంటి సౌకర్యాలు లేవు. దీంతో సిబ్బంది తీవ్ర ఇబ్బందులను
ఎదుర్కొంటుండేవారు. సిబ్బంది ఇక్కట్లను గమనించిన ఎన్నారై భూషణం శ్రీ అన్నయ్య వీరికి కావాల్సిన వసతులు అన్నిటిని కల్పించారు సంబేపల్లి లో ఏర్పాటు చేసిన 108 అంబులెన్స్ వాహన సిబ్బంది కి స్థానిక పాత ప్రభుత్వ ఆసుపత్రిలో రూం ఇచ్చారు, వారికి కనీస సౌకర్యాలు లేకపోవడం తో, వివరాలు తెలుసుకొన్న స్థానిక భూషణం. శ్రీనివాసులు కుటుంబం సిబ్బందికి మంచాలు, కుర్చీలు,ఫ్యాన్ మరియు వాటర్ డిస్పెన్సర్ సమకూర్చడం జరిగింది, దీనికి సహకరించిన భూషణం అన్నయ్య వారి తమ్ముడు విశాల్ మేఘ మార్ట్ మేనేజర్ భూషణం. మల్లికార్జున కి 108 సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో భూషణం శ్రీనివాసులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.108 సిబ్బందికి సౌకర్యాలు కల్పిస్తున్న ఎన్నారై కుటుంబ సభ్యులు.

# పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నిక ప్రచారంలో డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**





పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నిక సందర్భంగా ఈ కొత్తపల్లె గ్రామంలో టిడిపి అభ్యర్థి లతా రెడ్డి గారికి మద్దతుగా రాష్ట్ర మంత్రివర్యులు పార్థసారథి ,టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ,కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి ,మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అనకాపల్లి ఎంపీ సియం రమేష్ ఎమ్మెల్సీ బీటెక్ రవి కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి , బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి స్థానిక టిడిపి నేతలతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

# జగదీప్ ధన్‌ఖడ్ ఆచూకీ తెలపండి

న్యూఢిల్లీ:రాజీనామా చేసిన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడం ఆచూకీ చెప్పాలంటూ శివసేన నేత సంజయ్రౌత్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కోరారు. ఆయనతో సంప్రదించాలని చూసినా ఆయన ఎక్కడున్నారో తెలియడం లేదన్నారు. ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్య రాజీనామా దేశ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. అనారోగ్య కారణాలతోనే పదవి నుంచి వైదొలుగుతున్నట్లు- ఆయన చెప్పినప్పటికీ.. దీనిపై విపక్షాలు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ పరిణామాల వేళ తాజాగా శివసేన (యూబీటీ-) సీనియర్ నేత సంజయ్ రౌత్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. ధన్‌ఖడ్‌ను తాము ఫోన్‌లో కూడా కలవ లేకపోతున్నామని, ఆయన ఎక్కడున్నారో చెప్పాలని కోరారు. మన మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఎక్కడున్నారన్న దానిపై ఎలాంటి సమాచారం లేదు. ఆయన ప్రస్తుత లొకేషన్ ఏంటి? ఆయన ఆరోగ్యం ఎలా ఉంది?వంటి ప్రశ్నలపై స్పష్టత రావట్లేదు. ధన్‌ఖడ్‌తో మాట్లాడేందుకు కొంతమంది రాజ్యసభ సభ్యులు ప్రయత్నించినా ఎలాంటి ఫలితం లేకపోయింది. ఆయనను, ఆయన సిబ్బందిని సంప్రదించలేకపోతున్నాం. ఇది చాలా ఆందోళనకరం. ధన్‌ఖడ్‌కు ఏం జరిగింది? ఆయన క్షేమంగానే ఉన్నారా? ఆరోగ్యంగానే ఉన్నారా? ఈ ప్రశ్నలపై దేశ ప్రజలకు సమాధానం కావాలని సంజయ్ రౌత్ తన లేఖలో ప్రశ్నించారు. ఈ లెటర్‌ను సంజయ్ రౌత్ ఆదివారం పంపించగా.. సోమవారం ఎక్స్ ఖాతాలో దీని గురించి పోస్ట్ చేశారు. ధన్‌ఖడ్ ఎక్కడున్నారో తెలుసుకునేందుకు సుప్రీంకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేయాలని అనుకుంటున్నట్లు ఎంపీ సంజయ్ రౌత్ వెల్లడించారు. సుప్రీంకోర్టుకు వెళ్లేముందు దీనిపై మీ నుంచి సమాచారం కోరడం ఉత్తమమని భావించాం. మా ఆందోళనలను అర్థం చేసుకుని మాజీ ఉపరాష్ట్రపతి ఆచూకీ చెబుతారని విశ్వసిస్తున్నాం అని శివసేన ఎంపీ తన లేఖలో పేర్కొన్నారు.
గతవారం పలువురు విపక్ష నేతలు కూడా ధన్‌ఖడ్ సమాచారం కోసం కేంద్రాన్ని ప్రశ్నించారు. జులై 21న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే ధన్‌ఖడ్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.

# పత్తికొండ పట్టణంలో బీసీ బాలికల వసతి గృహం ఏర్పాటు చేయాలి AISF-AIYF డిమాండ్



కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)

సోమవారం:-అఖిల భారత విద్యార్థి సమైక్య అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక పత్తికొండ ఆర్డిఓ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది దీనికి సంబంధించి ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి శివ ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమేష్ ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి అల్తాఫ్ మాట్లాడుతూ పత్తికొండలో ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని పత్తికొండ బీసీ బాలికల వసతి గృహంలో దాదాపు 250 విద్యార్థులు దాకా ఉన్న అందులో విద్యార్థులకు రాత్రిపూట పడుకోవడానికి కూడా స్థలం లేదని అలాగే వర్షాకాలంలో వర్షాలు పడటం వలన హాస్టల్ కూడా కారుతుందని పత్తికొండలో బీసీ హాస్టల్ లేకపోవడం వలన విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గత 15 సంవత్సరాలుగా పత్తికొండలో బీసీ బాలికల వసతి గృహం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు , ఎన్ని వినతి పత్రాలు అందించిన అధికారులు పట్టించుకోవడంలేదని బీసీ బాలికల వసతి గృహం లేకపోవడం వలన బాలికలు చదువులకు దూరమయ్యే అవకాశం ఉంది బీసీ బాలికల వసతి గృహం ఏర్పాటు చేస్తామని ఎన్నికల ముందు నాయకులు, మేము అధికారంలోకి వస్తే బిసి హాస్టల్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి

వచ్చిన ఎమ్మెల్యేలు

మారుతున్నారే

తప్ప బీసీ హాస్టల్ నిర్మించడంలో విఫలం అయ్యారని తక్షణమే బీసీ బాలికల వసతి గృహాన్ని పత్తికొండ పట్టణంలో ఏర్పాటు చేయాలని ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర విడిచి విద్యార్థి సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా బీసీ బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని అఖిల భారత విద్యార్థి యువజన సంఘాలు %ూఱంట -ూఱఎట% గా డిమాండ్ చేయడం జరిగింది లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉధృతం చేస్తామని వారు తెలియజేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల అధ్యక్షులు ఉపేంద్ర నాయకులు ఇమ్రాన్ ఏఐవైఎఫ్ తుగ్గలి మండల కార్యదర్శి వినోద్ విశ్వనాథ్ రంగడు విద్యార్థి యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఉరుకుంద శ్రీ శ్రీ ఈరన్న స్వామి నామ స్మరణం మారుమ్రోగింది

**శ్రావణమాసం.. ఉరుకుంద క్షేత్రం.. భక్తజన సందోహం**

**భారీ వర్షాలు అయినా తగ్గని భక్తులు**

**భారీ వర్షంలో కూడా భక్తిశ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్న భక్తులుకిటకిట లాడిన ఉరుకుంద పుణ్యక్షేత్రం**

**పేరుకుపోయిన పారిశుద్ధ్య లోపం**

**రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్**

**నీళ్ల ప్యాకెట్ నుంచీ తలనీలాలు వరకు భక్తుల నిలువు దోపిడి**

**గుండుకు వంద రూ టికెట్ కు 40 రూ టెంకాయలకు వంద రూ**

**కౌతాళం.. ఉదయం న్యూస్ ...**



పుణ్యక్షేత్రం నలువైపులా ఈరన్న స్వామి నామస్మరణతో మార్మోగింది. జిల్లాలో నెల రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగే శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి శ్రావణ మాస ఉత్సవాలకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు. ఆదివారం సాయంత్రానికి భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. శ్రావణమాసం మూడో సోమవారం కావడంతో ఆంధ్రా రాష్ట్రం నుంచే కాక కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర, తమిళనాడు తదితర రాష్ట్రాల నుంచి భక్తులు తరలివచ్చారు. పుణ్యక్షేత్రానికి నాలుగు వైపులు కౌతాళం, ఆదోని, కోసిగి, హాల్వి రహదారుల వైపు సుమారు రెండు కిలోమీటర్ల వరకు భక్తులు వ్యాపించారు. పుణ్యక్షేత్రంలో ఇసుక వేస్తే రాలనంత జన సందోహంతో కళకళలాడింది. సోమవారం తెల్లవారుజామున భక్తులు తుంగభద్ర దిగువ కాలువలో పుణ్యస్నానాలు ఆచరించారు. తడి గుడ్డలతోనే మహిళలు స్వామివారికి ఇష్టమైన నైవేద్యాన్ని వండి పూజలు చేశారు. మరి కొంతమంది

భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారి దర్శనం కోసం ఆదివారం రాత్రి నుంచి భక్తులు బారులు తీరడంతో దేవాలయ అధికారులు రాత్రి నుంచే దర్శన సౌకర్యం. కల్పించారు. స్వామివారి దర్శనం కోసం భక్తులు గంటల తరబడి క్యూలో నిలిచి ఉన్నారంటే ఏ స్థాయిలో భక్తులు తరలివచ్చారో అర్థమవుతోంది. పుణ్యక్షేత్రంలో అన్నదాన సత్రం, టికెట్ కౌంటర్లు, తలనీలాలు సమర్పించే కల్యాణకట్ట ప్రాంతాలు భక్తులు కిటకిటలాడాయి. దేవాలయ డిప్యూటీ కమిషనర్ వాణి పర్యవేక్షకులు వెంకటేశ్వర్లు, కుమార్. దేవాలయ సిబ్బంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా. ఈరన్న స్వామి నామస్మరణతో మార్మోగిన క్షేత్రం ఇదీపర్యవేక్షించారు. భక్తులకు అవసరమున్న చోటును గుర్తిం ప్రత్యేకమైన సింటెక్స్ స్టాల్ ఏర్పాటు చేశారు. కల్యాణ కట్ట వ షవర్లను ఏర్పాటు చేశారు. చాలామంది భక్తులు తుంగభ దిగువ కాలువలోనే స్నానాలు ఆచరించారు. భక్తులకు నీ సమస్య రాకుండా ఎప్పటికప్పుడు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. భారీ బందోబస్తుఉరుకుంద ఈరన్న స్వామి పుణ్యక్షేత్రంలో పోలీసుల భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. సిఐ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో మరికొంతమంది సిఐలు, ఎస్ఐ లతో బందోబ నిర్వహించారు. కల్యాణకట్ట, దర్శనం క్యూ లైన్ తుంగభద్ర దిగువ కాలువ వద్ద దొంగతనాల జరగకుండా ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశారు పుణ్యక్షేత్రంలో ముఖ్యమైన చోట్ల సిసి కెమెరాలోఅమర్చారు. కాలువలో స్నానాలు చేస్తున్న భక్తులు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు.

# కుప్ప కూలిన మట్టిమిద్దే బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన టిడిపి నేతలు.

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి దృష్టికి సమస్యను తీసుకువెళతాం ఉల్లి వెంకటసుబ్బయ్య, కే జిక్రియ, అల్లాబకాస్ సిరివెళ్ల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో అధిక వర్షాలకు కుప్పకూలిన మట్టి మిద్దే బాధితులకు తెలుగుదేశం పార్టీ నాయకులు ఉల్లి వెంకటసుబ్బయ్య, కొత్తపేట జిక్రియా, అల్లా బకాష్, తదితరులు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. మట్టి మిద్దె కూలిపోయి ఇంట్లోని సామాగ్రి ఆహార వస్తువులు దుస్తులు మట్టిపాలయ్యి కష్టాల కడలిలో కన్నీళ్ళ బాధలో ఉన్న బాదిత కుటుంబ సభ్యులైనటువంటి గుర్రం అశోక్ అనురాధ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ గారి ఆదేశాల మేరకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశామని టిడిపి నేతలు పేర్కొన్నారు. మట్టి మిద్దె కూలిపోయిన సంఘటనను సైతం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి దృష్టికి తీసుకువెళ్లి బాధిత కుటుంబానికి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని అన్నారు. ప్రస్తుతం కూలిపోయిన మట్టి మిద్దె ప్రక్కన ఉన్నటువంటి మరో గదులు కూలెందుకు సిద్ధంగా ఉన్నాయని కుటుంబ సభ్యులు ఎవరు అటువైపు వెళ్ళకుండా జాగ్రత్త వహించాలని బాధిత కుటుంబానికి సూచించినట్లు ఉల్లి వెంకటసుబ్బయ్య తెలియజేశారు. కేసీ కెనాల్ టీసీ మెంబర్ కొత్తపేట జిగ్రీయా మాట్లాడుతూ అధిక వర్షాల కారణంగా మట్టి మిద్దెలు పాత గోడలు శిథిలావస్థకు చేరిన నివాసాలలో ఎవరు ఉండకూడదని ప్రత్యామ్నాయ వసతులు చూసుకోవాలని తెలియజేశారు. కూలెందుకు సిద్ధంగా ఉన్న పురాతన గోడలు మట్టి మిద్దెలు ఉంటే గ్రామపంచాయతీ దృష్టికి తీసుకువెళ్లి తొలగించుకోవాల్సిన అవసరం సంబంధిత ఇంటి యజమానులకు ఎంతైనా ఉందని ప్రమాదాలు జరగకముందే స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. బాధిత కుటుంబ సభ్యుల అదృష్టం దేవుడి ఆశీర్వాదం కారణంగా ప్రాణాపాయం తప్పిందని ఉల్లి వెంకటసుబ్బయ్య, తెలియజేశారు. ఆపదలో ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాన్ని ఆదుకోవడంలో ఆత్మసంతృప్తి ఉంటుందని ఈ సందర్భంగా ఉల్లి వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు .

ఈ కార్యక్రమంలో అల్లా బకాష్ మరియు కొత్తపేట బ్రదర్స్ టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెత్త పన్ను అవినీతిపై కమిషనర్ చర్యల పట్ల సీపీఎం హర్షం.

**కడప( బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**

కడప నగరపాలక సంస్థలో చెత్త పన్ను వసూళ్లలో అవినీతి మీద విచారణ జరిపి, బాధ్యులను గుర్తించి, చర్యలు చేపట్టడం హర్షణియమని సిపిఎం కడప నగర కార్యదర్శి రామమోహన్ పేర్కొన్నారు. సోమవారం నాడు కడప నగరంలోని సీపీఎం ఆఫీస్ నుంచి విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన తెలియజేశారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో జరగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. నగరపాలక సంస్థలో ఇంజనీరింగ్, మలేరియా, శానిటేషన్ తదితర విభాగాల్లో అవినీతి కొనసాగుతుందని, దీని మీద కూడా దృష్టి పెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# టిడిపి ప్రభుత్వం ఎల్లవేళలా మీకు అండ

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డ మండలం %+%. జమ్ములదిన్నె గ్రామం టిడిపి సీనియర్ నాయకుడు పిరన్ సాహెబ్ మనవడు వడ్ల షాజహాన్ 18 సం" నిన్నటి రోజు ఫిట్స్ వచ్చి కాల్వలో పడి చనిపోవడం జరిగింది. ఆ మృతదేహాన్ని దహన సంస్కరణలు వెళ్లే మార్గమంతా నీటిమయమై. మృతదేహాన్ని నీళ్లల్లో తీసుకొని వెళ్లే వీడియో వైరల్ కావడంతో. స్పందించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు ఈరోజు అక్కడికి వెళ్లి ఆ ప్రాంతాన్ని పరిశీలించి కలెక్టర్ గారి తో ఫోన్లో మాట్లాడి 40 లక్షల రూపాయలతో కల్వర్టు కట్టాలని అధికారులకు ఆదేశించి నెలలోపులో పూర్తి చేయాలని చెప్పిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు....గత కొద్దిరోజుల క్రిందట మాజీ సర్పంచ్ ముత్తులూరు రామచంద్రారెడ్డి భార్య అనారోగ్యంతో మృతి చెందిందని విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ భూమా కుటుంబం టిడిపి ప్రభుత్వం ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు

# తవ్వా సుదేష్ణమ్మను పరామర్శించిన రెడ్యం

**డా. క్రాంతి తో మాట్లాడి సరైన వైద్య సేవలు అందించాలని కోరిన రెడ్యం**

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతి నిధి**



ఖాజీపేట మండలం, బి. కొత్తపల్లి పంచాయతీ, తిప్పాయపల్లెకు చెందిన శ్రీమతి తవ్వా సుదేష్ణమ్మ అనారోగ్యంతో కడప నగరంలోని వేదాంత ఆసుపత్రిలోని ఐ.సి.యులో

చేరారు. వైయస్సార్ సిపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి సోమవారం సుదేష్ణమ్మను పరామర్శించి, వివరాలను వారి బంధువుల ద్వారా తెలుసుకున్నారు. సంబంధిత వైద్యుడు డాఎఎ క్రాంతితో మాట్లాడి సరైన వైద్య సేవలు అందించాలని రెడ్యం కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేత ఇండ్ల వెంకట రెడ్డి పాల్గొన్నారు.



# హైమాస్ట్ లైట్లు ప్రారంభించిన ఎమ్మెల్యే.

**ఉదయం న్యూస్ వనపర్తి**

వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శనివారం వనపర్తి పట్టణంలోని చందాపూర్ చౌరస్తాలోనీ బొడ్రాయి దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన హై మస్ట్ లైట్లను ప్రారంభించారుఈ లైట్ల ఏర్పాటుతో చందాపూర్ చౌరస్తా పరిసర ప్రాంతాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది ఎమ్మెల్యే పేర్కొన్నారుకార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

# వైఎస్ఆర్సీపీలోకి రీ ఎంట్రీ ఇస్తున్న విజయసాయి రెడ్డి, ఆమంచి కృష్ణమోహన్

**కడప( బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



రాజకీయాల్లో ఏమైనా జరగొచ్చు. శాశ్వత శత్రువులు ఉండరు కదా!. ఇప్పుడు ఇదే ఫార్ములా వైసీపీ విష యంలోనూ జరుగుతోంది. పార్టీని కాదని వెళ్లిపోయిన.. కొందరు నాయకులు పట్టుమని ఏడాదిన్నర కూడా కాకుండానే..

తిరిగి వైసీపీలోకి వస్తున్నారని సీనియర్ల మధ్య చర్చ సాగుతోంది. అయితే.. ఇలా వచ్చేవారే మీ చోటా మోటా నాయకులు కాదని చెబుతున్నారు. ప్రధానంగా ఎప్పటినుంచో వినిపిస్తున్న పేరు వి. విజ యసాయి రెడ్డి. గతంలో పార్టీని అన్ని విధాలా ముందుకు నడిపించారు. విశాఖ వంటి బలమైన టీడీపీ కంచుకోటలో పాగా వేసేలా చేశారు. విశాఖ కార్పొరేషన్ ఎన్నికల్లో వైసీపీ విజయానికి కర్త-కర్మ-క్రియ కూడా సాయిరెడ్డే. ఈ క్రమంలోనే గత ఎన్ని కల్లో ఆయన ఎంపీ సీటు దక్కించుకున్నారు. అయితే.. అంతర్గత రాజకీయాల కారణంగా.. సాయిరెడ్డి పార్టీ కి దూరమయ్యారు. దీనికి కొందరు నాయకులు కారణమని ఆయన చెప్పుకొచ్చారు. కానీ, జగన్‌పై మాత్రం ఎప్పుడూ ఆయన విమర్శలు చేయకపోవడం గమనార్హం. అంటే.. జగన్‌పై ఆయనకు మంచి అభిప్రాయ మే ఉంది. దీంతో ఇప్పుడున్న పరిస్థితిలో విశాఖలో పార్టీ పుంజుకోవాలంటే.. సాయిరెడ్డి వ్యూహాలు అవస రమని జగన్ భావిస్తున్నారు. దీంతో జగనే స్వయంగా సాయిరెడ్డికి ఆహ్వానం పంపుతున్నారన్న వాదన వినిపిస్తోంది. అయితే.. సాయిరె డ్డి ఆలోచన ఎలా ఉందో చూడాలి. ఒకవేళ ఆయన వైసీపీలోకి వచ్చినా.. తనకంటూ కొత్త టీమ్‌ను ఏర్పాటు చేసుకునే అవకాశం కనిపిస్తోంది. ఇప్పుడున్న నాయకులకు .. సాయిరెడ్డికి మధ్య విభేదాలు ఉన్న నేప థ్యంలో ఒకవేళ ఆయన వైసీపీలోకి వస్తే.. ఎలాంటి వ్యూహం అనుసరిస్తారన్నది చూడాలి. ఇక, మరో నాయ కుడు.. తాజాగా కూడా ఆయన ఎంట్రీపై జగన్ చూచాయగా వ్యాఖ్యానించిన నేత.. ఆమంచి కృష్ణమోహన్. చీరాల మాజీ ఎమ్మెల్యే. ప్రస్తుతం కృష్ణమోహన్.. కాంగ్రెస్‌లో ఉన్నారు. కానీ.. అనుకున్న రేంజ్‌లో ఆయనకు గుర్తింపు లేదు. పైగా.. పార్టీ పుంజుకునే అవకాశం కూడా కనిపించడం లేదు. అలాగని.. వేరే పార్టీలోకి వెళ్లేందుకు అవకాశం లేదు. ఈ నేపథ్యానికి తోడు.. చీరాల వైసీపీలో ఎవరూ యాక్టివ్‌గా లేకపోవడం కూడా.. ఆమంచికి కలిసి వస్తోంది. ఇక, వైసీపీ పరంగా చూసుకుంటే.. కాపు సామాజిక వర్గాన్ని తిరిగి యాక్టివ్ చేసుకునేందుకు ఆమంచి వంటి వారిని చేరదీయడమే బెటర్ అన్నట్టుగా జగన్ భావిస్తున్నారు. ఈ క్రమంలో వీరిద్దరూ కూడా తిరిగి పార్టీలోకి వస్తారన్న చర్చ జోరుగా సాగుతోంది. మరి ఎప్పటికి వారు వస్తారో చూడాలి.

# సీఎం సహాయక నిధి కింద నిధుల పంపిణీ

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



సీఎం సహాయక నిధి కింద 11,50,350/- రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మైదుకూరు నియోజవకవర్గాని కి చెందిన దాదాపు 20 బాధిత కుటుంబాలకు నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారు అందజేశారు.

# పులివెందులలో హై వోల్టేజ్

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



ఒంటిమిట్ట పులివెందుల జడ్పీటి సి ఎన్నికల సందర్భంగా రెండు మండలాల్లో హై వోల్టేజ్ నెలకొంది ముఖ్యంగా పులివెందుల జడ్ పిటిసి గేలుచుకునేందుకు రెండు పార్టీలు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి మంగళవారం పోలింగ్ జరుగుతుంది ఇప్పటికే అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ పులివెందులలో మకాం పెట్టారు ఎవరు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన చర్యలు తప్పవని డీఐజీ హెచ్చరించారు ఒంటిమిట్ట మండలానికి అన్నమయ జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడును నియమించారురెండు మండలాల్లో పెద్ద ఎత్తున ఓటర్లకు సొమ్ము పంపిణీ చేశారు ఒక ఓటుకు 4000 నుంచి 5000 రూపాయలు వరకు పంపిణీ చేసినట్లు సమాచారం పులివెందులలో అయితే ఓటుకు 7000 రూపాయలు ఇచ్చినట్లు తెలిసింది రెండు ప్రధాన పార్టీలైన

తెలుగుదేశం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోటీలు పడి డబ్బు పంపిణీ చేశారు పులివెందుల నుంచి టీడీపీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి సతీమణి లతా రెడ్డి వైసిపి అభ్యర్థిగా హేమంత్ రెడ్డి బరి లో ఉన్నారు ఈ మండలంలో %ఎబ%600 మంది ఓటర్లు ఉన్నారు మొత్తం ఇక్కడ 11 మంది పోటీ పడుతున్నారు ఈ ఎన్నిక ఎంతో ప్రతిష్టాత్మకంగా మారింది ఒక విధంగా చెప్పాలంటే వైసీపీకి ఎన్నిక డు ఆర్ డై గా మారింది ఇపుడు తెలుగుదేశం పార్టీ బాగా పుంజుకుంది లతా రెడ్డి విజయం కోసం టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి ఇంచార్జ్ మంత్రి సవిత మంత్రి రవీంద్ర పార్థసారథి ఎంపీ సీఎం రమేష్ బైరెడ్డి శబరి ఎమ్మెల్యేలు ఎమ్మెస్ రాజు ఆర్ మాధవి పుత్త చైతన్య రెడ్డి సుధాకర్ యాదవ్ డిసిసిబి చైర్మన్ సూర్య నారాయణరెడ్డి బండారు శ్రావణి రెడ్డి రితేష్ కుమార్ రెడ్డి ఇతర టిడిపి నేతలు అద్భుతంగా ప్రచారం చేశారు ఇక

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కడప ఎంపీ అవినాస్ రెడ్డి

పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు ప్రసాద్ రెడ్డి కడప మేయర్ సురేష్ బాబు అనంతపురం కడప జిల్లాలకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు ఎంపీలు నాయకులు వారం పాటు ప్రచారం చేశారు ప్రచారం సందర్భంగా రెండు సంఘటనలు తీవ్ర ఉద్రికతకు దారి తీసేయ్ స్థానిక ఎన్నికల్లో మొట్ట మొదటిసారిగా పులివెందుల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కుంటున్నారు

ఒంటిమిట్టలో నువ్వా నేనాఒంటిమిట్ట జెడ్పీటిసి స్థానంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ముద్దు కృష్ణారెడ్డి వైసీపీ అభ్యర్థిగా సుబ్బారెడ్డి పోటీ పడుతున్నారుతెలుగుదేశం గెలుపు బాధ్యతలు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బీసీ జనార్దన్ రెడ్డిజిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు మంత్రి ఫరూక్ గెలుపు కోసం తమ భుజానా చేసుకున్నారు ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పత్తిపాటి పుల్లారావు ఇతర టీడీపీ నేతలు ఒంటిమిట్ట లో మకం వేసి గెలుపు కోసం తీవ్రంగా కృషి చేశారు ఒంటిమిట్ట పులివెందుల మండలాలకు 700 మంది పోలీసులు చొప్పున నియమించారు ఆలాగే పోలింగ్ రూట్లో ఒక సిఐ స్థాయి అధికారి పోలింగ్ కేంద్రాల వద్ద ఒక ఎస్ఐ ని ఏర్పాటు చేస్తున్నారు పులివెందులలో అన్ని సమాసమస్యత్మక కేంద్రలు కావడంతో ప్రత్యేక పార్టీలు ఏర్పాటు చేస్తున్నట్లు డీఐజీ ప్రవీణ్ తెలిపారు కడప ఎస్పీ ఆధ్వర్యంలో ఆరు చెక్పోస్టులు ఏర్పాటుచేసి ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నాట్లు తెలిపారు జిల్లా సరిహద్దులో అద్దాల మరి బాట చెక్ పోస్ట్అమ్మకంపల్లి పార్నపల్లి కణంపల్లి నల్లగొడు వారి పల్లి రాయలవారిపాలెం చంద్ర మామ డాబా అలవలపాడు సర్కిల్ ఎర్ర పల్లి వద్ద చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసినట్లు డీఐజీ తెలిపారు

# నెలాఖరులో స్థానిక' నగారా

## సన్నద్ధంగా ఉండాలని క్యాడర్‌కు టీపీసీసీ ఆదేశాలు

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్




స్థానిక సంస్థల ఎన్నికలకు ఈ నెలాఖరులో నగారా మోగే అవకాశాలున్నాయి. ఎన్నికలకు క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్‌ను సన్నద్ధం చేయాలని టీపీసీసీ నుంచి ఎమ్మెల్యేలు, నాయకులకు ఆదేశాలు అందినట్లు సమాచారం, రాజకీయాల్లో, విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయమై చేసిన బిల్లులు, ఆర్డినెన్స్‌లు ఆమోదం కోసం రాష్ట్రపతి చెంతకు చేరాయి.

వాటిని ఆమోదించేలా ఇటీవల మూడు రోజుల పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి సహ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులు ఢిల్లీలోనే ఉన్నారు. జంతర్ మంతర్ వద్ద ఇండియా కూటమి ఎంపీలతో కలిసి ధర్నా చేశారు. పార్లమెంట్‌లో చర్చకు వాయిదా తీర్మానాలు ఇస్తే ప్రభుత్వం తోసి పుచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికలను సెప్టెంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించిన మేరకు గడువు ముంచుకు వస్తున్నది. ఆ గడువులోగానే ఎన్నికలు నిర్వహించేం దుకు ముందుకు పోవాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఓవైపు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపపై కేంద్రంపై ఒత్తిడి పెంచుతూనే, మరోవైపు ఎన్నికల నిర్వహణకు అధికార పార్టీ సన్నద్ధం అవుతున్నది. రాజకీయాల వ్యవహారాల కమిటీ పీఏసీ,లోమంత్రులతో చర్చించిన తర్వాత ఎన్నికలపై ముందుకు సాగుతామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన మేరకు రెండు, మూడు రోజుల్లో సమావేశాలు నిర్వహిం చేందుకు సన్నద్ధం అవుతున్నారని పార్టీ వర్గాల సమాచారం. ఎన్నికల విషయమై ప్రభుత్వం మూడు మార్గాలను అన్వేషిస్తున్నది. గత ప్రభుత్వ హయాంలో తీసుక వచ్చిన పంచాయతీరాజ్ చట్టంలో పేర్కొన్న 50 శాతం రిజర్వేషన్ల నిబంధనను పక్కనబెట్టి జీఓ తీసుకరావడం, ఎన్నికలు నిర్వహించకుండా నిలువరించడం, పార్టీ పరంగా 42 శాతం సీట్లు కేటాయించే మార్గాలను అన్వేషిస్తున్నది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఇప్పటికే ఆలస్యమయ్యింది. ఏడాది నుంచి ఏడాదిన్నర కాలంగా మండల, జిల్లా పరిషత్‌లు, గ్రామ పంచాయతీలు, ఆరు మాసాలుగా మున్సి పాలిటీల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్నది. ఎన్నికలు నిర్వహించని కారణంగా కేంద్రం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు రాక గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడింది. ఎన్నికల నిర్వహణలో జాప్యంపై ప్రభుత్వంపై రాజకీయ పక్షాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి.

పార్టీ పరంగా బీసీలకు 42 శాతం సీట్లు కేటాయించే యోచన:

రిజర్వేషన్లపై జీఓ తీసుక వస్తే ఎవరైనా కోర్టును ఆశ్రయించే అవకాశాలు న్నాయి. చివరగా పార్టీ పరంగా 42 శాతం సీట్లు బీసీలకు కేటాయించి ముందుకు పోవాలని భావిస్తున్నారు. మొదట జీఓ జారీ చేసి, దాని పర్యావసానాన్ని గమనిం చిన తర్వాత ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. ఎట్టిపరిస్థితుల్లో ఈ నెలాఖరు వరకు గ్రామ పంచాయతీ లేదా మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లో ఏదో ఒక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే అవకాశాలున్నాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కలిపి 50 శాతానికి మించకుండానే జనాభా, ఓటర్ల ప్రాతిపదికన స్థానాలను రిజర్వు చేయనున్నారు. సర్పంచులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ, జడ్పీ చైర్మన్ స్థానాలకు రొటేషన్ ప్రకారమే రిజర్వు చేయనున్నారు. 42 శాతం రిజర్వేషన్ల బిల్లులకు ఆమోదం లభించకుంటే ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ వైఖరిని ఎండగట్టాలని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టంలో చేసిన 50 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల విషయాన్ని కూడా ప్రజల్లోకి తీసుకపోవాలని భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన 20 నెలల కాలంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి గురించి విస్తృత ప్రచారం చేపట్టాలని నిర్ణయించారు. చట్టపరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం చేసిన కులగణన సర్వే, అసెంబ్లీలో ఆమోదం పొందిన బిల్లులు, పంచాయతీరాజ్ చట్ట సవరణ కోసం తీసుక వచ్చిన ఆర్డినెన్స్‌ల గురించి ప్రజలకు వివరించాలని భావిస్తున్నారు. ఈ నెలాఖరు వరకు నగారా మోగే అవకాశాలున్నాయని, స్థానిక ఎన్నికలకు పార్టీ క్యాడర్ సన్నద్ధంగా ఉండాలని టీపీసీసీ నుంచి ఆదేశాలు జారీ అయినట్లు తెలుస్తున్నది. పెద్దపల్లి జిల్లాలో 263 గ్రామ పంచాయతీలు, 13 మం డల, జిల్లా పరిషత్ స్థానాలను, 137 ఎంపీటీసీ స్థానాల్లో మెజారిటీ స్థానాలను చేజిక్కించు కోవాలని కాంగ్రెస్ పార్టీ తహతహలాడుతోంది.

## కర్మ ఫలం బిఆర్ఎస్ ను '23' గా వెంటాడ బోతుందా?

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



కర్మ ఫలం ఎంతటి వారినైనా వెంటాడుతుంది అనేది యదార్థం అంటూ పురాణాల చరిత్ర చెపుతుంది. అయితే రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయ ముఖ్య చిత్రాన్ని నిశితంగా గమనిస్తే అది వాస్తవ రూపంలో కంటికి కనిపిస్తుంది.

నాడు టీడీపీ ఓటమి కోసం చేతులు కలిపిన వైసీపీ, బిఆర్ఎస్ రెండు పార్టీలు అదే టీడీపీ దెబ్బకు అధికారానికి దూరమయ్యాయి. అయితే ఏపీలో ప్రత్యక్ష పోరుతో నెగ్గిన టీడీపీ తెలంగాణలో పరోక్ష మద్దతుతో బిఆర్ఎస్ ను మట్టి కరిపించింది.ఇలా ఈ రెండు పార్టీలు తమ అధికారానికి దూరమై 2019 ఎన్నికల తాలూకా కర్మఫలాన్ని అనుభవిస్తున్నాయి. అలాగే నాడు బాబుని రాజమండ్రి సెంట్రల్ జైల్లో బంధించి, బాబు పై వారి కుటుంబ సభ్యుల పై నీచ విమర్శలు చేసిన వైసీపీ పైశాచిక ఆనందాన్ని అనుభవించింది.

ఇప్పుడు దాని ఫలితంగా అదే జైళ్ల చుట్టూ జగన్ నుంచి ఆయా పార్టీల ముఖ్య నేతల వరకు ఓదార్పు యాత్రలు, పరామర్శ పర్యటనలు సాగిస్తున్నారు. ఇక వైస్ జగన్ తన సొంత కుటుంబం సభ్యులైన తల్లి, చెల్లి నుంచి విమర్శలు ఎదుర్కొంటు కక్కలేక మింగలేక అల్లాడుతున్నారు.

ఇక బిఆర్ఎస్ విషయానికొస్తే నాడు టీడీపీ ఓటమితో బాబు ని నిస్సహాయుడిని చేసాము అనే ఆనందం వారికి ఐదేళ్ల తరువాత రేవంత్ రూపంలో తిరిగి రిటర్న్ గిఫ్ట్ గా వచ్చింది. 2019 ఎన్నికలలో టీడీపీ ఓటమికి కారణమైన కేసీఆర్ నేడు బిఆర్ఎస్ గెలుపు కోసం ఫామ్ హౌస్ గడప దాటలేని పరిస్థితులలో ఉన్నారు.

ఒకపక్క కవిత జాగృతి రచ్చతో, మరోపక్క కాళేశ్వరం రొచ్చులో, కేటీఆర్ ఫోన్ టాపింగ్ రగడతో బిఆర్ఎస్ లో ఎం జరుగుతుందో కూడా ఊహించలేని నిస్సహాయుడిగా నిలబడ్డారు కేసీఆర్. ఇక నాటి కేసీఆర్ మద్దతు వైసీపీ ని 151 తో ఆకాశంలో కూర్చోబెడితే, 23 తో టీడీపీని నేలకూల్చింది.

అయితే ఇప్పుడు అదే టీడీపీ వైసీపీ ని 11 తో పాతాళానికి తొక్కితే, బిఆర్ఎస్ ను అదే 23 కి తీసుక రాబోతుంది. 2023 ఎన్నికలలో 39 సీట్లతో ప్రతిపక్షానికి పరిమితమైన బిఆర్ఎస్ పార్టీ ఫిరాయింపు నేతలతో ఆ బలాన్ని 28 కి పరిమితం చేసుకుంది.ఇక ఇప్పుడు బిఆర్ఎస్ నుంచి మరో 5 ఎమ్మెల్యే లు బీజేపీ లో చేరబోతున్నారు అంటూ బీజేపీ రాష్ట అధ్యక్షుడు రామచందర్ రావు ప్రకటించడంతో,

అనుకున్నది అనుకున్నట్టు జరిగితే ఆ సంఖ్య 23 కి చేరనుంది. దీనితో 2019 లో గులాబీ కారుతో పసుపు సైకిల్ కు తగిలిన దెబ్బ 23 గా భాదిస్తే, నేడు కాషాయకమలం పిలుపులతో కేసీఆర్ గులాబీ కి మిగిలినబోతున్న రేకులు '23'?అంటే 2023 లో జరిగిన ఎన్నికలకు చివరికి బిఆర్ఎస్ కి మిగలబోయే ఎమ్మెల్యేలు 23 కానున్నాయా? ఆ 23 తో బిఆర్ఎస్ కర్మ ఫలం పూర్తి కానుందా? ఈ రకంగా టీడీపీ తనకు జరిగిన నాటి అన్యాయానికి నేడు న్యాయం జరగబోతుందా,ఇది కూడా దేవుని స్క్రిప్ట్ లో భాగమే అవనుందా. అన్న అనేక ప్రశ్నలు బీజేపీ నేతల ప్రకటనలతో, బిఆర్ఎస్ నాయకుల చర్యల పై ముడిపడి ఉన్నాయి. మొత్తానికి ఏదో ఒక రూపంలో 23 బిఆర్ఎస్ ను వెంటాడుతుందన్నమాట.

## కుకునూరు లో నూతనంగా ఏర్పాటు చేసిన 16 సీసీ కెమెరాలు ప్రారంభించిన

పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

కుకునూరు ప్రతినిధి, ఉదయం న్యూస్



నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాల కీలక పాత్ర వహిస్తాయిసీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చు,నేరరహిత సమాజానికి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం.ప్రజలకు భద్రత, సెన్సాఫ్ ఆఫ్ సెక్యూరిటీ కలిగించడంలో సీసీ కెమెరాలు చాలా ముఖ్యం.నేరాలను నియంత్రించడంలో మరియు నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు కీలకపాత్ర వహిస్తాయిసీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన వ్యాపారస్తులను వివిధ సంఘాల నాయకులను ప్రజా ప్రతినిధులను అభినందించారు.పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన మార్వాడి సంఘం, మేస్త్రి సంఘం, రజక సంఘం చికెన్ సెంటర్ అసోసియేషన్ క్లాత్ అసోసియేషన్, మెడికల్ అసోసియేషన్, టింబర్ డిపో అసోసియేషన్, ఆర్ఎంపీ డాక్టర్స్ అసోసియేషన్, అధ్యక్షులను కార్యవర్గ సభ్యులను మాజీ సర్పంచ్ నరేందర్ లను అభినందించి సన్మానించారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో రాజీవ్ రహదారి ఎంట్రీ, ఎగ్జిట్, ముఖ్యమైన చౌరస్తాలలో 16 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాల కీలక పాత్ర వహిస్తాయి, సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చు, నేరరహిత సమాజానికి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం, ప్రజలకు భద్రత, సెన్సాఫ్ ఆఫ్ సెక్యూరిటీ కలిగించడంలో సీసీ కెమెరాలు చాలా ముఖ్యం,

నేరాలను నియంత్రించడంలో మరియు నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు కీలకపాత్ర వహిస్తాయి, సీసీ కెమెరాలు 24 గంటల నిరంతరం పనిచేస్తాయని తెలిపారు. జిల్లాలో నేరాల అదుపు చేయడానికి పోలీసులతో పాటు వివిధ సంఘాల ప్రతినిధులు భాగస్వామ్యం చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. నేరస్తుడు నేరం చెయ్యలేను అని చెప్పినా సీసీ కెమెరాలు చూపించినచో తను చేసిన నేరాన్ని ఒప్పుకోవడం జరుగుతుందన్నారు. సీసీ కెమెరాలు ఉన్న ఇండ్లలో కాలనీలలో గ్రామాలలో నేరస్తులు నేరం చేయడానికి భయపడతారని తెలిపారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ అందుబాటులో ఉన్నందున ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అందుకు గ్రామస్తులు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని సూచించారు. సిద్దిపేట జిల్లాలో సీసీ కెమెరాలు ఉండి పనిచేయని సిసి కెమెరాలు విషయంలో మరియు నూతన సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు. ప్రజలు కూడా ఇంటి ఆవరణలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో పట్టణాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కనబడితే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు జియోట్యాగింగ్ ద్వారా సిద్దిపేట కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానం చేసే తర్వాత హైదరాబాద్ కమాండ్ కంట్రోల్స్ సెంటర్ కు అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా షాపుల యజమానులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని ఒక కెమెరా రోడ్డు వైపు పెట్టుకోవాలని సూచించారు. వ్యాపారస్తులు ఎన్నో లక్షల డబ్బులు ఖర్చు పెట్టి షాపులు పెడతారు 20 నుండి 30 వేల రూపాయలతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. ఏదైనా జరగరాని సంఘటన జరిగినా దొంగతనం జరిగిన నేరస్తులను పట్టుకోవడం సులభతరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసిపి నరసింహులు, తొగుట

సిఐ లతీఫ్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, కుకునూరు పల్లి ఎస్ఐ శ్రీనివాస్, మరియు వివిధ సంఘాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు కొండపాక మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక్ష శ్రీనివాస్ రెడ్డి, ప్రజలు ప్రజా ప్రతినిధులు మహిళలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీటిని ఎన్నికలు అనడానికే సిగ్గుగా ఉంది

జడ్పీటీసీ ఉప ఎన్నికలపై జగన్ స్పందన

అమరావతి, ఉదయం న్యూస్




పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికలు
సీఎం చంద్రబాబుపై జగన్ తీవ్ర ఆరోపణలు,
అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఎన్నికలను హైజాక్ చేస్తున్నారని విమర్శ
వైసీపీ నేతలపై టీడీపీ గ్యాంగులు దాడులు, హత్యాయత్నాలకు పాల్పడుతున్నాయని ధ్వజం.
బాధితులపైనే పోలీసులు ఎస్సీ, ఎస్టీ కేసులు బనాయిస్తున్నారని ఆవేదన

ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాస్వామ్య విరుద్ధంగా, అరాచకంగా వ్యవహరిస్తున్నారని, కుట్రలు, దాడులు, అబద్ధాలతో అధికారాన్ని చేజిక్కించుకోవాలని చూస్తున్నారని, వైసీపీ అధినేత జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల నేపథ్యంలో అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, ఎన్నికలను హైజాక్ చేసేందుకు చంద్రబాబు కుట్ర పన్నుతున్నారని ధ్వజమెత్తారు. టీడీపీ గూండాలు, కొందరు అధికారులు, పోలీసులు కలిసి ఈ కుట్రను అమలు చేస్తున్నారని విమర్శించారు.

చంద్రబాబు కుట్రపూరిత ప్రణాళికలను అమలు చేస్తున్నారని మండపడ్డారు. ఉపఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచే పోలీసులు దౌర్జన్యాలు మొదలుపెట్టారు. గతంలో ఎలాంటి కేసులు లేని వారిపై కూడా బైండోవర్ కేసులు పెట్టి వైసీపీ శ్రేణులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు అని ఆరోపించారు.

ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న తమ పార్టీ నేతలే లక్ష్యంగా టీడీపీ గ్యాంగులు దాడులకు తెగబడుతున్నాయని జగన్ ఆరోపించారు. ఆగస్టు 6న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, నేత వేల్పుల రామలింగారెడ్డిపై హత్యాయత్నం జరిగిందని, వారి కారును ధ్వంసం చేసి నిప్పంటించే ప్రయత్నం కూడా చేశారని తెలిపారు. ఈ దాడుల సమయంలో పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని విమర్శించారు. వైసీపీ తరఫున పనిచేస్తే ఇలాంటి దాడులే ఎదురవుతాయని భయపెట్టడానికే ఈ దారుణాలకు పాల్పడ్డారని అన్నారు.

దాడి చేసిన వారిని అరెస్టు చేయకుండా, బాధితులైన వేల్పుల రాముతో పాటు మరో 50 మందిపై ఆగస్టు 6న మధ్యాహ్నం 3:30 గంటలకు తప్పుడు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారని జగన్ ఆరోపించారు. ఆగస్టు 8న మా పార్టీ నేతను బెదిరించి, ప్రలోభపెట్టి ఫిర్యాదు తీసుకుని రాఘవరెడ్డి, గంగాధర్ రెడ్డి, వైఎస్ భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి వంటి వారికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. అదే రోజున పులివెందులలో వైసీపీకి ఓట్లు వేసే సుమారు 4,000 మంది ఓటర్లను ఇబ్బంది పెట్టేందుకు, పోలింగ్ బూత్‌లను గ్రామాలకు 2 నుంచి 4 కిలోమీటర్ల దూరానికి మార్చారు. బూత్ కబ్జా, రిగ్గింగ్‌కు ఆస్కారం కల్పించారు, అని ఆయన విమర్శించారు.

పోలింగ్ రోజున మీడియా కవరేజీని నియంత్రించి, తమ దాడులు, దౌర్జన్యాలు బయటకు రాకుండా చూడాలని టీడీపీ ప్లాన్ చేస్తోందని జగన్ అన్నారు. నిజం చెప్పాలంటే వీటిని ఎన్నికలు అనడానికే సిగ్గుగా ఉంది. అయినా నాకు దేవుడిపై, ప్రజలపై నమ్మకం ఉంది. అంతిమంగా ధర్మమే గెలుస్తుంది అని జగన్ విశ్వాసం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం అమలు చేయాలని

జిల్లా కలెక్టర్ కె. హేమావతి ఆదేశించారు

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి ముందు జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం మరియు ఇతర అంశాలపై సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేసినప్పుడు వైద్య సిబ్బంది హాజరు విషయంలో కొన్ని లోటుపాట్లను గుర్తించడం జరిగిందని ఇకనుండి అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో బయోమెట్రిక్ హాజరు విధానం ప్రవేశపెట్టి నిర్ణీత సమయం ప్రకారం వైద్యులు మరియు వైద్య సిబ్బంది విధులకు హాజరై బయోమెట్రిక్ విధానం ద్వారా హాజరు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధన్ రాజ్ ను ఆదేశించారు.

ప్రభుత్వం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఇంజనీరింగ్ శాఖల కార్యాలయాలు మరియు ఇరిగేషన్ ప్రాజెక్టుల స్థలాలలో సోలార్ సిస్టం ద్వారా విద్యుత్ ఉత్పాదనకు చర్యలు తీసుకుంటుంది కాబట్టి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు వారి శాఖలకు సంబంధించిన భవనాలు స్థలాలకు సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు.

వన మహోత్సవం కార్యక్రమం ద్వారా జిల్లాకు నిర్దేశించిన 22 లక్షల మొక్కలను నాటులలో భాగంగా వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యాలను వారం రోజుల్లోగా పూర్తి చేయాలని అన్నారు.

అనుమతులు లేకుండా ఏర్పాటు చేసే వాటర్ ప్లాంట్స్ పై చర్యలు తీసుకోవాలని సూచించారు.

అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పర్యటించి వారి శాఖకు సంబంధించి క్షేత్రస్థాయి వరకు పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని అన్నారు.

అన్ని సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలలో అందించే ఆహార పదార్థాల నాణ్యతను సంబంధిత శాఖల ప్రత్యేకంగా పర్యవేక్షించాలని, కలర్ కోడింగ్ ద్వారా కూరగాయలను వేరుచేసి విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందించాలని సూచించారు. అధికారులు కూడా అక్కడ భోజనం చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు ప్రశ్నిస్తే చంపుతారా ?

## చంపుతామన్న వారిపై వెంటనే కేసు నమోదు చేయాలి జర్నలిస్టుల డిమాండ్.

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



పేద బడుగు బలహీన వర్గాల సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్నటువంటి జర్నలిస్టులను చంపుతామని బెదిరిస్తున్నటువంటి కత్తెర గండ్ల పంచాయతీ సర్పంచ్ భర్త చెన్ను పల్లె వెంకట రెడ్డి మరియు భాస్కర్ రెడ్డి లు ఇద్దరు కలిసి పుల్లూరు మహబూబ్ భాషా ను చంపుతామని బెదిరించడం ఎంతవరకు సమంజసమని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులందరూ ఏకమై నరసాపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

దీనిపై వెంటనే పై అధికారులు స్పందించి పుల్లూరు మహబూబ్ భాషా న్యాయం చేసి వారిపైన చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు

అంతేకాకుండా పుల్లూరు మహబూబ్ భాషా కత్తెరగండ్ల పంచాయతీలోని చెన్నవరం గ్రామంలో దూదేకుల స్మశాన వాటిక గురించి 1993లో ఎకరా స్థలం దూదేకుల స్మశానానికి గ్రామకంఠంలో కేటాయించారు దానిని ప్రస్తుతం సర్పంచి మరియు వారి బంధుమిత్రులు కలిసి ఆక్రమణ చేసి ప్రస్తుతం 10 సెంట్లు మాత్రమే ఉండేటట్లు చేశారు చంపుతామని ఊరంతా కేకలేస్తూ చెబుతున్నారు అంతేకాకుండా చెన్నకేశవ స్వామి గుడి దగ్గర నుండి శివాలయం గుడి వరకు రోడ్డు పూర్వం ఎప్పుడో విడగొట్టిన రోడ్డును ఇప్పుడు సర్పంచ్ వాళ్ళు వాళ్ళ బంధుమిత్రులు అడ్డుకుంటున్నారు దీనిపైన కూడా వార్త రాశారని అందు వల్ల పులూరు మహబూబ్ భాషా ను చంపుతామని అంతే కాకుండా పంచాయితీ నిధులలో 5000000( అక్షరాల 50 లక్షల రూపాయలు) నిధులు దుర్వినియోగం అయ్యాయని వార్త రాశాడని ప్రతిదానికి ఊరిలో మేము చేసే మోసాలకు అడ్డం వస్తున్నాడు అందువల్ల పుల్లూరు మహబూబ్ భాషా చంపి వేస్తే బాగుంటుందని ఊరు ఊరంతా తిరిగి ప్రచారం చేస్తున్నారు అందువల్ల నిన్నటి దినం అనగా ఆదివారం నరసాపురం స్టేషన్లో పుల్లూరు భాష రక్షణ కోసం లిఖితపూర్వకంగా ఏఎస్ఐ రమణ కు మరియు పోరమామిళ్ళకు వచ్చిన డిఎస్పి రాజేంద్రప్రసాద్ కు వినతి పత్రం ఇచ్చి మహబూబ్ బాషా గోడు వెల్లవించుకోవడం జరిగింది దీనిపై స్పందించి డిఎస్పీ గారు వెంటనే పుల్లూరు భాషకు ప్రొటెక్షన్ కల్పించండి అని ఎస్ఐ గారికి చెప్పడం జరిగింది కానీ ఇంతవరకు కేసు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు అది ఏమని ఏఎస్ఐ రమణాను ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులందరూ నరసాపురం పోలీస్ స్టేషన్కు పోయి ఆదివారం ఇచ్చిన కంప్లైంటును ఏమి చేశారని అడగగా నా పై ఆఫీసర్లు కు చెప్తానని వాళ్లు ఏ నిర్ణయం తీసుకుంటే అది నా నిర్ణయం అని చెప్పాడు దీనిపైన ఇప్పటికైనా కడప జిల్లా ఎస్పీ గారు స్పందించి పుల్లూరు భాషకు న్యాయం చేస్తారని జర్నలిస్టులందరూ కోరుకుంటున్నారు ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు భాస్కర్, ప్రగతి శీను, కమల్, ఓబయ్య , ప్రింట్ మీడియా విలేకరులు సాల్మన్ ,వెంకట్ రెడ్డి, దాదా పీర్, మనోహర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి మరియు వ్యవసాయ కార్మిక సంఘం కాశీనాయన మండలం అధ్యక్షుడు పోలయ్య తదితరులు పాల్గొన్నారు

# మహిళలకు ఉచిత ప్రయాణం.. పురుషులకు బంపర్ ఆఫర్..!




తెలంగాణ: చికెన్ ధరలు ప్రతీ రోజు మారుతూ ఉంటాయన్న సంగతి తెలిసిందే. ఏ రోజు ఏ ధర ఉంటుందో తెలియదు. ఇలానే స్థిరంగా ఉండాల్సిన బస్సు ఛార్జీలు ప్రతీ రోజు మారుతున్నాయని తెలంగాణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాఖీ పండుగ వేల తమ సోదరితో రాఖీ కట్టించుకునేందుకు ఊర్లకు వెళ్లిన సోదరులకు భారీ షాక్ తగిలింది. రూ.100 ఉండాల్సిన బస్సు ఛార్జీలు దాదాపు 70 శాతం వరకు కొన్ని ఏరియాల్లో పెంచారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రాఖీ పండుగ సందర్భంగా తెలంగాణలో ఆర్టీసీ బస్సు ఛార్జీలు అడ్డగోలుగా పెరిగాయి. దీనితో ప్రయాణికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పురుష ప్రయాణికులు ఈ ఛార్జీల పెంపుతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 50 నుంచి 100 శాతం వరకు ఛార్జీలు పెంచారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పండుగల వేళ ప్రజలు తమ సొంత ఊళ్లకు సురక్షితంగా, సులభంగా వెళ్లేందుకు ప్రభుత్వాలు ఏర్పాట్లు చేయాలి కానీ.. ఇలా ఛార్జీలు పెంచి వారిపై భారం మోపడం సరికాదని విమర్శిస్తున్నారు.

**ఛార్జీల పెంపు వివరాలు..**

వివిధ మార్గాల్లో పెరిగిన ఛార్జీలు సామాన్య ప్రయాణికులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. సోషల్ మీడియాలో నెటిజన్లు వివిధ మార్గాల్లో పెంచిన ఛార్జీల గురించి పోస్టులు పెడుతున్నారు.

నాగర్‌కర్నూల్ నుండి హైదరాబాద్‌కు సాధారణ ఛార్జీ రూ.100 ఉన్నప్పుడు.. ఇప్పుడు అది పెరిగింది. నల్గొండ నుండి మిర్యాలగూడకు సాధారణంగా రూ.60 ఉండే ఛార్జీని రూ.120కి పెంచారు. ఎల్బీ నగర్ నుండి సూర్యాపేటకు రూ.200 ఉండే ఛార్జీని రూ.310కి పెంచారు. జేబీఎస్ నుండి కామారెడ్డికి ఛార్జీ రూ. 240 నుండి రూ.340కి పెరిగింది.

ఈ ధరల పెరుగుదలపై ఒక ప్రయాణికుడు కండక్టర్‌ను అడగగా.. 'పండుగ సందర్భంగా ప్రభుత్వం రేట్లు పెంచింది' అని జవాబు రావడంతో ఆశ్చర్యపోయారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రవేశపెట్టిన ప్రభుత్వం, దాని భారాన్ని పురుషులపై మోపుతోందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రాఖీ పండుగ రోజున సోదరీమణులకు సోదరులు బహుమతులు ఇస్తే.. ప్రభుత్వం మాత్రం పురుష ప్రయాణికులకు ఛార్జీల భారం బహుమతిగా ఇచ్చిందని సోషల్ మీడియాలో వ్యంగ్యంగా కామెంట్లు పెడుతున్నారు. చికెన్ ధరలు లాగా ఆర్టీసీ ఛార్జీలు ఎప్పుడూ ఒకే విధంగా ఉండటం లేదని ప్రయాణికులు వాపోతున్నారు.

## బీజేపీ తీర్థం పుచ్చుకున్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే

తెలంగాణ: అచ్చంపేట బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీజేపీలో చేరారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. ఆయన ఒక్కరే బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో అనుచరులు ఎవరూ పాల్గొనలేదు. అనంతరం మాట్లాడిన గువ్వల పార్టీలో క్రమశిక్షణగల కార్యకర్తగా పని చేస్తానని చెప్పారు.

తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. అచ్చంపేట బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కాషాయం తీర్థం పుచ్చుకున్నారు. హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు సమక్షంలో ఆయన పార్టీలో చేరారు. రాంచందర్ రావు కండువా కప్పి గువ్వలకు పార్టీలోకి ఆహ్వానించటం తోపాటు సభ్యత్వం అందించారు. ఇటీవల బీఆర్ఎస్ పార్టీకి గువ్వల బాలరాజు రాజీనామా చేసిన విషయం తెలిసిందే.



అనంతరం మాట్లాడిన గువ్వల... బీజేపీలో తన జర్నీని సామాన్య కార్యకర్త మాదిరిగా ప్రారంభిస్తానని చెప్పారు. దేశ రక్షణలో, అవినీతి రహిత సమాజం కోసం పోరాడుతున్న బీజేపీలో సామాన్య కార్యకర్తగా ఉంటానని చెప్పారు. గత రెండు దశాబ్దాలు నిబద్ధన కలిగిన కార్యకర్తగా బీఆర్ఎస్ పార్టీలో పని చేశానని.. అదే స్ఫూర్తిని బీజేపీలోనూ కొనసాగిస్తానని చెప్పారు. తాను పార్టీ మారటానికి అనేక కారణాలు ఉన్నాయని అన్నారు. కార్యకర్తలకు చెప్పకుండా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినందుకు అచ్చంపేట ప్రజలకు క్షమాపణలు చెబుతున్నానని అన్నారు.

తాను ఇలా చేయటానికి బీఆర్ఎస్ పార్టీనే కారణమని అన్నారు. తాను పార్టీ మారుతున్నట్లు ముందే తెలిస్తే.. బీఆర్ఎస్ ప్లాన్ బీ అమలు చేసి తన ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నం చేస్తుందన్న కారణంతోనే ఎవరికీ చెప్పకుండా రిజైన్ చేసినట్లు తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుతో తనకు చాలా ఏళ్లుగా పరిచయం ఉందని.. ఆయన తాను నమ్మిన సిద్ధాంతం కోసం అలుపెరగకుండా పోరాటం చేస్తున్నారన్నారు. అదే స్ఫూర్తిని తాను కొనసాగిస్తాని గువ్వల వెల్లడించారు.

బీజేపీలో చేరకముందు ఒక మీడియా ప్రతినిధితో మాట్లాడిన ఆయన.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. 'కేటీఆర్ నాకంటే పెద్దోడేమీ కాదు. ఆయన విదేశాల్లో చదువుకున్నాడేమో కానీ, నాకున్న అనుభవం ఆయనకు లేదు. రాబోయే రోజుల్లో నేనేంటో కేటీఆర్‌కు చూపిస్తా. ఆయనను గ్రామాల్లో కూడా అడుగుపెట్టనివ్వను' అని గువ్వల బాలరాజు ఘాటుగా విమర్శించారు. తనతో పాటు ఎవరూ పార్టీలో చేరడం లేదని, తాను ఒక్కడినే ఇవాళ బీజేపీలో చేరుతున్నానని ప్రకటించారు. ఈ ప్రకటనతో ఆయన అనుచరులు, ఇతర నాయకులు ఆయనతో కలిసి బీజేపీలోకి వెళ్లలేదని స్పష్టమైంది. అందుకు తగ్గట్లే.. ఇవాళ ఆయన ఒక్కడే బీజేపీలో చేరారు.

## సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు..

తెలంగాణ: స్థానిక సంస్థల ఎన్నికలు హైకోర్టు ఆదేశాల ప్రకారమే జరుగుతాయని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ముస్లిం రిజర్వేషన్ల అంశాన్ని ప్రభుత్వం ప్రస్తావించలేదని.. బీసీలకు 42% రిజర్వేషన్ల బిల్లుకు బీజేపీ మద్దతునిచ్చి ఇప్పుడు అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు.

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే రాష్ట్రంలో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు జరుగుతాయని పొన్నం స్పష్టం చేశారు. ముస్లిం రిజర్వేషన్ల అంశాన్ని తమ ప్రభుత్వం ఎక్కడా ప్రస్తావించలేదని ఆయన పేర్కొన్నారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. స్థానిక సంస్థల ఎన్నికలపై జరుగుతున్న ప్రచారంపై వివరణ ఇచ్చారు. అసెంబ్లీలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించే బిల్లును ప్రవేశపెట్టినప్పుడు బీజేపీ నేతలు మద్దతు పలికారని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు ఆ పార్టీ కావాలనే ఎన్నికలను అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ముస్లింలకు




రిజర్వేషన్లు కల్పిస్తున్నామంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫైరయ్యారు. ఇప్పటికైనా కుట్రలను మానుకొని బీసీలకు న్యాయం చేయాలని ప్రతిపక్షాలను కోరారు. ఇక స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు ఇటీవల కీలక ఆదేశాలు జారీ చేసింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై విచారణ జరిపిన హైకోర్టు.. స్థానిక సంస్థల ఎన్నికలను వీలైనంత త్వరగా నిర్వహించాలని ప్రభుత్వానికి సూచించిం ది. అయితే బీసీ రిజర్వేషన్లు ఖరారు చేసేటప్పుడు సుప్రీంకోర్టు ఆదేశాలైన ట్రిపుల్ టెస్ట్ నిబంధనలను పాటించాలని ఆదేశించింది. దీని ప్రకారం.. రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల స్థితిగతులపై ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయడం, ఈ కమిషన్ సిఫారసుల ఆధారంగా స్థానిక సంస్థల్లో బీసీలకు ఎంత రిజర్వేషన్లు కల్పించవచ్చో లెక్కించడం, మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకుం డా చూడటం వంటివి చూడాలన్నారు. ఈ ట్రిపుల్ టెస్ట్ నిబంధనలను పూర్తి చేసి హైకో ర్టుకు నివేదిక సమర్పించిన తర్వాతే ఎన్నికల ప్రక్రియను కొనసాగించాలని హైకోర్టు సూచించి ంది. ఈ ఆదేశాలకు అనుగు ణంగానే తమ ప్రభుత్వం ఎన్నికలను నిర్వహిస్తుం దని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. ప్రభుత్వం త్వరలోనే ఈ ప్రక్రియను పూర్తి చేసి ఎన్నికలకు మార్గం సుగమం చేస్తుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొచ్చిన సర్కార్ బిల్లును రాష్ట్రపతికి పంపింది.

## 'సృష్టి' ఫెర్టిలిటీ కేసులో కీలక పరిణామం..

హైదరాబాద్: సంచలనం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో ఈడీ రంగంలోకి దిగింది. నమ్రత చైల్డ్ ట్రాఫికింగ్ ద్వారా కోట్లు సంపాదించారని ఈడీ అనుమానిస్తోంది. ఆమె కార్యకలాపాలు ఎనిమిది రాష్ట్రాల్లో విస్తరించి ఉన్నట్లు గుర్తించారు. నిరుపేద కుటుంబాల పిల్లలను కొనుగోలు చేసి, సంతానం లేనివారికి అమ్మినట్లు గుర్తించారు. ఈ వ్యవహారంలో 40 కోట్ల రూపాయల వరకు మనీలాండరింగ్ జరిగినట్లు అనుమానిస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన సికింద్రాబాద్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలు రావడంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ఈ కేసు వివరాలను సమర్పించాల్సిం దిగా ఈడీ అధికారులు హైదరాబాద్ పోలీసులకు లేఖ రాశారు. చైల్డ్ ట్రాఫికింగ్ ద్వారా డాక్టర్ నమ్రత కోట్లు సంపాదించారని ఈడీ అనుమానిస్తోంది. ఆమె కార్యకలాపాలు ఎనిమిది రాష్ట్రాల్లో విస్తరించి ఉన్నట్లు గుర్తించారు. ఈ కేసులో ఇప్పటికే 30 మందిని అరెస్టు చేసి విచారించగా.. పలు కీలక విషయాలు బయటపడ్డాయి. నిరుపేద కుటుంబాలను లక్ష్యంగా చేసుకొని వారి పిల్లలను కొనుగోలు చేస్తున్న ముగ్గురు దళారులను విశాఖపట్నంలోని కేజీహెచ్‌లో పోలీసులు ఇటీవల అరెస్టు చేశారు. ఈ దళారులకు డాక్టర్ నమ్రతకు మధ్య సంబంధాలు ఉన్నాయని పోలీసులు అనుమా నిస్తున్నారు. ఈ దళారుల ద్వారానే ఆమె చైల్డ్ ట్రాఫికింగ్‌కు పాల్పడుతున్నట్లు ప్రాథమిక విచా రణలో తేలింది. ఈ కేసులో పోలీసులు లోతుగా దర్యాప్తు చేయగా.. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌లో గర్భం రాని మహిళలకు పిల్లలను అమ్మి సరోగసి, ఐవీఎఫ్ ద్వారా వారికి జన్మనిచ్చినట్లుగా నకిలీ ధ్రువపత్రాలు సృష్టించినట్లు బయటపడింది.

ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రత భర్త సురేశ్, ఆమె చెల్లి కీర్తి, పలువురు ఉద్యోగులు ఈ దందాలో భాగమయ్యారు. పిల్లల కొనుగోలుకు రూ.1.5 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు ఖర్చు చేసి.. వారిని సంతానం లేని వారికి రూ.20 లక్షల నుంచి రూ.40 లక్షలకు విక్రయించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ డబ్బును వివిధ మార్గాల ద్వారా మనీలాండరింగ్ చేశారన్న ఆరోపణలు రావడంతో ఇప్పుడు ఈడీ దృష్టి పెట్టింది. మొత్తంగా హవాల రూపంలో పిల్లల్ని విక్రయించి రూ.40 కోట్ల వరకు సంపాదించనట్లు పోలీసులు గుర్తించారు. మొత్తం 86 మంది పిల్లల్ని చైల్డ్ ట్రాఫికింగ్ చేసినట్లు తేలింది. ప్రస్తుతం ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది. ఈడీ ఎంట్రీతో కేసు మరింత కీలక మలుపు తీసుకుంది. డాక్టర్ నమ్రత ఆర్థిక లావాదేవీలు, ఆమెకు సంబంధించిన ఆస్తుల వివరాలపై ఈడీ దృష్టి సారించింది. పోలీసుల దర్యాప్తు, ఈడీ విచారణ పూర్తి కాగానే ఈ కేసులో మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## నాగార్జునసాగర్ గేట్లు మళ్లీ ఓపెన్

శ్రీశైలం: తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తెలంగాణలోని కృష్ణా, గోదావరి నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ముఖ్యంగా కృష్ణా నదిపై ఉన్న జూరాల, శ్రీశైలం, తుంగభద్ర, నాగార్జున సాగర్ ప్రాజెక్టులకు వరద ప్రవాహం కొనసాగుతోంది. నల్లమల అటవీ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలు, శ్రీశైలం ప్రాజెక్టు నుంచి వస్తున్న వరద కారణంగా నాగార్జున సాగర్ జలాశయానికి వరద పోటెత్తుతోంది. దీంతో అప్రమత్తమైన అధికారులు జలాశయం రెండు గేట్లను 5 అడుగుల మేర పైకి ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.

రెండు గేట్ల ద్వారా 16,200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం సాగర్ జలాశయంలో నీటిమట్టం 590 అడుగుల వరకు చేరుకుంది. గతంలో వచ్చిన భారీ వరదల సమయంలో అధికారులు అన్ని గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు.

వరద తగ్గిన అనంతరం వాటిని మూసివేశారు. ఇప్పుడు మళ్ళీ వరద ప్రవాహం పెరగడంతో దిగువకు నీటిని వదులుతున్నారు.

శ్రీశైలం జలాశయానికి కూడా జూరాల ప్రాజెక్టు నుంచి భారీగా వరద వస్తోంది. ఈ నేపథ్యంలో ఈరోజు సాయంత్రం శ్రీశైలం గేట్లను ఎత్తివేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తు తం జలాశయంలో నీటిమట్టం గణనీయంగా పెరిగింది. దిగువన ఉన్న ప్రాజెక్టులకు కూడా వరద ఉధృతి పెరిగే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని హెచ్చరికలు జారీ చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల పథకం..

ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు గుడ్‌న్యూస్. ఇకపై ఇండ్ల నిర్మాణం ఏస్థాయిలో ఉంది, బిల్లుల చెల్లింపు తదితర వివరాలు ఈజీగా ట్రాక్ చేయవచ్చా. ఆ వివరాలు పూర్తిగా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయి. పారదర్శకతను పెంచే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్లు వెబ్‌సైట్‌లో అధికారులు మార్పులు చేశారు. లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, తమ వివరాలను తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ, హిందీ భాషల్లో సులభంగా చూసుకోవచ్చు.

ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు శుభవార్త. ఇకపై ఇంటి నిర్మాణ పురోగతి, బిల్లుల చెల్లింపు వంటి సమగ్ర వివరాలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండనున్నాయి. ప్రభుత్వం పారదర్శకతను పెంచే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఇందిరమ్మ ఇండ్లు వెబ్‌సైట్‌లో మార్పులు చేసి, లబ్ధిదారుల సమాచారాన్ని నేరుగా చూసుకునే వీలు కల్పించినట్లు హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతమ్ తెలిపారు. ఈ సౌకర్యం వల్ల లబ్ధిదారులు ఇకపై కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదు. కార్యాలయాల చుట్టూ తిరిగేందు సమయం, డబ్బులు వృథా అవుతుండగా.. ఆ సమస్యకు చెక్ పెట్టేందుకు వెబ్‌సైట్‌లో మార్పులు చేశారు. ప్రజల సౌకర్యార్థం ఈ వెబ్‌సైట్‌లో సమాచారం తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ, హిందీ భాషల్లో అందుబాటులో ఉంచారు. దీనివల్ల భాషాపరమైన సమస్యలు లేకుండా ప్రజలు సులభంగా తమ వివరాలను తెలుసుకోవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3 లక్షల ఇళ్లను ఇందిరమ్మ పథకం కింద మంజూరు చేయగా.. వాటి నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. మార్క్ అవుట్, పునాదులు, గోడలు, స్లాబ్ వంటి నిర్మాణ పనుల వివరాలను



ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నారు. ఈ సమాచారం ఆధారంగానే లబ్ధిదారులకు నాలుగు విడతలుగా రూ.5 లక్షల ఆర్థిక సాయం విడుదల చేస్తున్నారు.

తమ ఇంటి నిర్మాణ బిల్లు ఏ స్థాయిలో ఉంది? ఏ అధికారి వద్ద ఆగిపోయింది? వంటి వివరాల కోసం లబ్ధిదారులు గతంలో హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయాలు, కలెక్టరేట్లు, ఎంపీడీవో కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు ఈ సమాచారం అంతా ఆన్‌లైన్‌లోనే లభిస్తుంది. బిల్లు ఏ కారణంతో ఆగిపోయిందో కూడా తెలుసుకునే వీలు ఉండటంతో, లబ్ధిదారులు ఆ లోపాలను సరిదిద్దుకునే అవకాశం ఉంటుంది.

**ఆన్‌లైన్‌లో వివరాలు చెక్ చేయడం ఎలా?**

లబ్ధిదారులు తమ వివరాలు తెలుసుకోవడానికి %https://indirammaindlu.telangana.gov.in%/ అనే వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.

వెబ్‌సైట్‌లో 'అప్లికేషన్ సెర్చ్' బటన్‌పై క్లిక్ చేయాలి.ఆ తర్వాత 'సెర్చ్ బై' ఆప్షన్‌లో ఆధార్ లేదా మొబైల్ నెంబర్ వంటి వివరాలను ఎంచుకోవాలి.

వివరాలు నమోదు చేయగానే, స్క్రీన్‌పై లబ్ధిదారుని పూర్తి సమాచారం, ఇంటి నిర్మాణ పురోగతి, బిల్లుల చెల్లింపు తేదీలు, చెల్లించిన మొత్తం వంటి వివరాలు కనిపిస్తాయి.

అంతేకాకుండా, లబ్ధిదారుల సమాచారంలో ఏవైనా లోపాలు ఉంటే, అవి కూడా వెబ్‌సైట్‌లో కనిపిస్తాయి. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతమ్ సూచించారు.




## ఇక నుంచి వారికి ఉచిత విద్య..

తెలంగాణ: కొంత మంది ఉన్నత చదువులు చదివి.. పెద్ద ఉద్యోగం చేయాలనే ఆశతో ఉంటారు. కానీ దానికి తగ్గట్లు ఆర్థిక స్థోమత, కుటుంబ పరిస్థితులు అనుకూలించకపోవడంతో మధ్యలో తమ చదువులు ఆపేసి ఏదో ఒక ఉద్యోగం చేస్తుంటారు. ఇక మహిళలకు అయితే పెళ్లి చేసి.. తమ బాధ్యతలను తీర్చుకుంటారు చాలా మంది తల్లిదండ్రులు. కానీ.. వారికి ఇంకా చదవాలనే కోరిక మాత్రం అలానే ఉండిపోతుంది. అలాంటి వారి కోసం ఓపెన్ విద్య అనేది ఒక వరంలాంటిది. ముఖ్యంగా తెలంగాణలో డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఇలాంటి వారి ఎందరో కలలను నెరవేర్చింది. మధ్యలో చదువు ఆపేసిన వారికి.. ఉద్యోగం చేస్తూ చదువుకోవాలనుకునే వారికి వారి కోరికలను తీర్చింది.

కొంతమంది ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు పొందాలని ఆశపడతారు. అయితే ఆర్థిక, కుటుంబ పరిస్థితులు అనుకూలించకపోవడం వల్ల చాలా మంది తమ చదువులను మధ్యలోనే ఆపేస్తుంటారు. అలాంటి వారిలో మహిళలు, మారుమూల ప్రాంతాల ప్రజలు ఎక్కువగా ఉంటారు. ఇలా చదువుకు దూరమైన వారికి, ఉద్యోగం చేస్తూనే చదువుకోవాలనుకునే వారికి డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఒక గొప్ప అవకాశాన్ని కల్పిస్తోంది. ఈ యూనివర్సిటీ ప్రతి సంవత్సరం డిగ్రీ, పీజీ, డిప్లొమా వంటి అనేక కోర్సులకు అడ్మిషన్లు ప్రకటిస్తుంది. ఇప్పుడు.. ఒక కొత్త నిర్ణయంతో ఈ యూనివర్సిటీ మరింత మందికి చేరువ కానుంది.

**ఆదివాసీ విద్యార్థులకు ఉచిత విద్య..**

డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఆదివాసీ విద్యార్థులకు ఉచిత విద్య అందించనున్నట్లు ప్రకటించింది. యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి ఈ విషయాన్ని వెల్లడించారు. యూనివర్సిటీ గడిచిన నాలుగు దశాబ్దాలుగా లక్షలాది మందికి ఉన్నత విద్య అందించినా, ఇంకా కొన్ని వర్గాల ప్రజలు చదువుకు దూరంగా ఉన్నారని, అందులో ముఖ్యంగా ఆదివాసీ తెగలు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ సమస్యను గుర్తించిన యూనివర్సిటీ, వారికి ఉన్నత విద్యను అందించాలని నిర్ణయించుకుంది.

**ప్రణాళిక లక్ష్యాలు, ప్రయోజనాలు..**

యూనివర్సిటీ నినాదం "Education at your doorstep"కు అనుగుణంగా, మారుమూల ప్రాంతాల్లో కూడా స్టడీ సెంటర్లు ఏర్పాటు చేసినప్పటికీ.. ఆదివాసీలకు ఇంకా పూర్తిస్థాయిలో చేరువ కాలేకపోయామని యూనివర్సిటీ అధికారులు గుర్తించారు. అందుకే వారికి ఆర్థిక భారం లేకుండా, చదువుకు కావలసిన వనరులు అందించడానికి ఈ ప్రణాళికను రూపొందించారు.

ఈ పథకం ప్రకారం.. ఆదివాసీ విద్యార్థులు ఎటువంటి బోధనా రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. కేవలం రూ.500 నామమాత్రపు అడ్మిషన్ ఫీజుతో వారు డిగ్రీ కోర్సుల్లో చేరవచ్చు. అంతేకాకుండా వారికి ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందిస్తారు. వసూలు చేసే ఆ డబ్బులు కూడా పుస్తకాల కోసమే అని తెలిపారు. రాష్ట్రంలోని గోండు, కోయ, చెంచు వంటి తెగలకు చెందిన విద్యార్థులకు ఈ పథకం అండగా నిలుస్తుంది. రాబోయే ఐదేళ్లలో కనీసం వెయ్యి మంది ఆదివాసీ విద్యార్థులను పట్టభద్రులుగా చూడాలని యూనివర్సిటీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రణాళిక వల్ల చదువుకు దూరంగా ఉన్న ఆదివాసీ యువత తమ కలలను సాకారం చేసుకునే అవకాశం లభిస్తుంది. ఇటీవల చదువుతో పాటే.. నెల నెలా స్టైఫండ్ పొందేందుకు ఓ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్న సంగతి తెలిసిందే.

ఈ ప్రణాళికలో చేరడానికి చివరి తేదీ ఆగస్టు 13. పూర్తి వివరాల కోసం యూనివర్సిటీ హెల్ప్ డెస్క్ లేదా వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చు. 40-23680333 / 040-23680555.. కాల్ సెంటర్ : 1800 5990 101 లేదా వెబ్ సైట్.. %www.braou.ac.in | www.online.braou.ac.in%ను సంప్రదించవచ్చు.

## త్వరలో ఏఐ యూనివర్సిటీ..

### గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా హైదరాబాద్

తెలంగాణ: రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కీలక ప్రకటన చేశారు. విద్యార్థులు, నిపుణుల కోసం ప్రత్యేకంగా ఒక ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీని ద్వారా సాంకేతిక రంగంలో నూతన శకం ప్రారంభం కానుందని చెప్పారు. తెలంగాణలో కృత్రిమ మేధస్సు సాంకేతికతకు ప్రాధాన్యత ఇస్తూ.. విద్యార్థులు, నిపుణుల కోసం ఒక ప్రత్యేక ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. ఈ యూనివర్సిటీ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ కోర్సులను అందిస్తుందని చెప్పారు. శనివారం (ఆగస్టు 9) రాయదుర్గంలోని హైదరాబాద్ నాలెడ్జ్ సిటీలో ఏప్యాప్సిస్ సంస్థ గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభోత్సవంలో ఆయన ఈ విషయాన్ని ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. హైదరాబాద్ ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక అభివృద్ధికి ఒక ప్రధాన కేంద్రంగా ఎదుగుతోందని పేర్కొన్నారు. గతంలో నగరంలో కేవలం మూడు యూనికార్న్ కంపెనీలు ఉండేవని, ఇప్పుడు ఆ సంఖ్య 30-40కి పెరిగిందని చెప్పారు. భవిష్యత్తులో ఈ సంఖ్య మరింత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కంపెనీలు యూనికార్న్ స్థాయిని సాధించే లక్ష్యంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

**ఏప్యాప్సిస్ సంస్థ విస్తరణ ప్రణాళికలు**

ఏప్యాప్సిస్ సంస్థ చైర్మన్ ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ.. తమ సంస్థ కెనడాలోని గ్లోబల్ ఒరాకిల్‌తో కలిసి పనిచేస్తోందని, ప్రస్తుతం ఉన్న 200 మంది సిబ్బందిని రాబోయే రెండేళ్లలో 500 మందికి పైగా పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ విస్తరణలో భాగంగా అత్యాధునిక సౌకర్యాలతో 400 సీట్ల సామర్థ్యం గల గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని వివరించారు.




# లారెన్స్ బ్రదర్స్ బుల్లెట్ బండి

ట్యాలెంట్ పవర్‌హౌస్‌గా పేరుగాంచిన రాఘవ లారెన్స్, ఆయన తమ్ముడు ఎల్విన్ కలిసి లీడ్ రోల్స్‌లో నటించిన తాజా చిత్రం 'బుల్లెట్టు- బండి'. మిస్టరీ, క్రైమ్, యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రానికి తమిళ చిత్రం డైరీ ఫేం దర్శకుడు ఇన్నాసి పాండియన్ దర్శకత్వం వహించారు. ఫైవ్ స్టార్ క్రియేషన్స్ బ్యానర్‌పై కతిరేసన్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో, తెలుగు అమ్మాయి వైశాలి రాజ్ హీరోయిన్‌గా నటిస్తోంది. తాజాగా సినిమా మేకర్స్ శుక్రవారం టీజర్‌ను విడుదల చేశారు. టీజర్ చూస్తుంటే మొదటి షాట్ నుంచే కథలోకి లాగేసే రీతిలో కట్ చేయబడింది. విజువల్స్, యాక్షన్ సన్నివేశాలు అద్భుతంగా ఉండగా, శ్యామ్ సిఎస్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ టీ-జర్ మొత్తానికి ప్రధాన హైలైట్‌గా నిలిచింది. గతేడాది 'జిగర్తాండా డబుల్ ఎక్స్' సినిమాతో మంచి విజయాన్ని సాధించిన లారెన్స్, ఈ చిత్రంతో కూడా హిట్ కొట్టడం ఖాయమనే హైప్ క్రియేట్ అయ్యింది. మరో విశేషం ఏమిటంటే, రియల్ స్టార్, స్వర్గీయ శ్రీహరి భార్య డిస్కో శాంతి ఈ మూవీతో చాలాకాలం తర్వాత రీ-ఎంట్రీ- ఇస్తున్నారు. అలాగే టాలీవుడ్ కమెడియన్ సునీల్ కూడా కీలక పాత్రలో కనిపించనున్నారు, అయితే అతని డబ్బింగ్ కొంచెం భిన్నంగా అనిపిస్తోంది. మొత్తానికి మంచి బజ్ క్రియేట్ చేసింది.



# టిల్లు స్క్వేర్‌తో హోమ్లీ లుక్కు నుండి మేకోవర్

అయిన అనుపమ పరమేశ్వరన్ ఈ ఏడాది డ్రాగన్‌తో ఓ మంచి శుభారంభాన్ని ఇచ్చింది. అయితే ఇటీవల వచ్చిన జానకి వి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ చెరిపేసింది. -టైటిల్ వివాదం వల్ల సరైన ప్రమోషన్లు చేయక ఏదో రిలీజ్ చేశామంటే చేశాం అని తూతూ మంత్రంగా, వ్యవహారం సాగింది. దీని వల్ల కేరళలో చాలా గ్యాప్ తర్వాత వచ్చిన ఫిల్మ్ తన కెరీర్‌కు యూజ్ కాకుండా పోయింది. ఈ రిజల్ట్ ముందే ఊహించారేమో తెలుగులో కూడా రిలీజ్ చేయాలనుకుని చివరి నిమిషంలో వెనక్కు తగ్గారు మేకర్స్. అనుపమ పరమేశ్వర్ కు ఆఫర్ల కొదవ లేదు కానీ చేసిన సినిమాలన్నీ వాయిదాల బాట పడుతున్నాయి. ఇప్పటికే తమిళ్, మలయాళంలో కంప్లీటైన లాక్ డౌన్ లాస్ట్ ఇయర్, పెట్ డి-టె-క్టివ్ ఈ ఏడాది ఫస్ట్ ఆఫ్‌లో థియేటర్లలో హాయ్ చెప్పాల్సి ఉండగా రిలీజ్ డిలే అవుతున్నాయి. టాలీవుడ ఫిల్మ్ పరదా కూడా ప్రవీణ్ కంద్రేగుల శుభం ప్రాజెక్టుపై ఫోకస్ చేయడంతో పోస్ట్ పోన్ అవుతూ ఎట్టకేలకు ఆగస్టు 22న డేట్ లాక్ చేసుకుంది. పరదా బైలింగ్వల్ మూవీగా రాబోతుంది. ఇటు- తెలుగు, అటు- మలయాళంలో రిలీజ్ చేయనున్నారు మేకర్స్. నెక్స్ట్ త్రీ మంత్స్‌లో త్రీ ఇండస్ట్రీల్లో అనుపమ సందడి చేయనుంది. పరదాతో పాటు- తమిళ పడమ్ బైసన్ రాబోతుంది. మారి సెల్వరాజ్ స్పోర్ట్ డ్రామాలో విక్రమ్ సన్ ధ్రువ్ విక్రమ్ హీరో. అక్టోబర్ 17పై ఇప్పటికే కర్చీఫ్ వేసుకుంది ఈ సినిమా. ఇదే కాకుండా బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తో చేస్తున్న కిష్కిందపురి కూడా అదే నెలలో తీసుకు రానున్నారని టాక్. అనేక వాయిదాల అనంతరం బ్యాక్ టు- బ్యాక్ సినిమాలతో వస్తోంది




## విడుదలకు సిద్ధమవుతున్న
# అఖండ-2

నందమూరి నటసింహం బాలకృష్ణ- మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'అఖండ 2' పై ప్రేక్షకుల్లో విపరీతమైన ఆసక్తి నెలకొంది. సింహ, లెజెండ్, అఖండ వంటి ఘన విజయాల తర్వాత ఈ జోడీ మరోసారి స్క్రీన్ మీద అదరగొట్టేందుకు సిద్ధమవుతోంది. అఖండ 2 చిత్రం 2021లో వచ్చిన బ్లాక్ బస్టర్ 'అఖండ' కు సీక్వెల్ కావడం విశేషం. ఆ చిత్రంలో బాలయ్య పోషించిన ఆఘోర పాత్ర, బోయపాటి మాస్ మేకింగ్, తమన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇప్పుడు ఆ ఫార్ములాను మరింత పవర్‌ఫుల్‌గా స్క్రీన్ మీదకి తీసుకురావాలని బోయపాటి తెగ కష్టపడుతున్నారు. ఈ భారీ పాన్ ఇండియా మూవీలో ప్రగ్యా జైశ్వాల్, సంజయ్ దత్, ఆది పినిశెట్టి, సంయుక్త మీనన్, జగపతిబాబు, హర్షాలీ మల్హోత్రా వంటి తారాగణం కనిపించనున్నారు.

# బుల్లితెరకు స్మృతి రీ ఎంట్రీ



ఒక్కో ఎపిసోడ్‌కు 14 లక్షల భారీ పారితోషికం కేంద్ర మాజీ మంత్రి, సీనియర్ నటి స్మృతి ఇరానీ ప్రస్తుతం ప్రధాన పాత్రలో నటిస్తున్న హిట్ ధారావాహిక 'క్యోంకీ సాస్ భీ కభీ బహు థీ 2' తో బుల్లితెరపై రీ ఎంట్రీ ఇచ్చారు. ఈ సీరియల్ కోసం ఆమె ఒక్కో ఎపిసోడ్‌కు రూ.14 లక్షల వరకు పారితోషికం తీసుకున్నట్లు వార్తలు ఇటీవల వైరల్ అయ్యాయి. అయితే ఇప్పటికే ఈ విషయంపై సోషల్ మీడియాలో చర్చలు జరగడంతో, స్మృతి ఇరానీ ఈ రెమ్యునరేషన్ గురించి ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. నేనే బుల్లితెరలో అందరికంటే ఎక్కువ పారితోషికం పొందుతున్న నటిని. గతంలో ఈ సీరియల్ ప్రేక్షకాదరణతో పాటు- రేటింగ్ పరంగానూ టాప్ స్థాయిలో ఉండేది. అలాంటప్పుడు నటీ-నటు-లకు కావలసిన మేర పారితోషికం అందించడం సహజం. మేము కాంట్రాక్టర్లతో మాట్లాడుకోని ఒప్పందాలు చేసుకుంటాం. నేను యూనియన్ సభ్యురాలిని కాబట్టి, నాకు కూడా ఒక నంబర్

ఉంటుంది. దాని ఆధారంగా పారితోషికం తీసుకుంటాను. నేను ఇతర నటీనటులను ఓడించానని చెప్పవచ్చు. అందుకే నన్ను చూసి చాలా మంది స్ఫూర్తి పొందుతారు. ఇది కేవలం నటన మాత్రమే కాదు, ఓ బాధ్యత కూడా' అని తెలిపింది. కానీ ఎంత తీసుకుంటుందో నెంబర్ మాత్రం చెప్పలేదు.దాదాపు 25 సంవత్సరాల క్రితం 'క్యోంకీ సాస్ భీ కభీ బహు థీ' ధారావాహికలో తులసి పాత్ర ద్వారా స్మృతి ఇరానీ పాపులారిటీని అందుకున్నారు. 2000 జూలైలో ప్రారంభమైన ఈ సీరియల్ 2008 నవంబరు వరకూ విజయవంతంగా ప్రసారం అయింది. ఆ సమయంలో స్మృతి ఇరానీ తులసి పాత్రకు పలు అవార్డులు, విశేషాలాభాలు దక్కించుకున్నారు. ఇక ఇప్పుడు అదే సీరియల్‌కు రెండో భాగంగా 'క్యోంకీ సాస్ భీ కభీ బహు థీ 2' జియో సినిమా, స్టార్‌ప్లస్ ఛానెల్లలో ప్రసారం అవుతోంది.

# కాంతారా నుంచి కనకవతి పరిచయం

కన్నడ నటుడు రిషభ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కాంతార చాప్టర్ -1. 2022లో రిలీజై బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచిన 'కాంతార' సినిమాకు ప్రీక్వెల్ గా ఈ సినిమా వస్తుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ప్రమోషన్స్ షురూ చేశారు మేకర్స్. ఇందులో భాగంగా ఈ సినిమాలో నటిస్తున్న కథానాయక రుక్మిణి వసంత్‌ని పరిచయం చేశారు మేకర్స్. రుక్మిణి వసంత్ ఇందులో కనకవతిగా కనిపించబోతున్నట్లు- ప్రకటించారు. ఒబాలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరంగదూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. అజ్నీశ్ లోకనాథ్ సంగీతం అందిస్తున్నారు. ఇక ఈ చిత్రాన్ని కన్నడతో పాటు- తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, బెంగాలీ, ఇంగ్లిష్ భాషల్లో విడుదల చేయనున్నారు.




# వార్-2..కూలీపై సర్వత్రా ఆసక్తి

హీరోల ఎంట్రీపై ఉత్కంఠ కలిగించేలా మేకింగ్‌ఎన్టీఆర్ వార్-2. రజనీకాంత్ కూలీ చిత్రాలపై ఇప్పుడు సర్వత్రా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ రెండూపోటీగా విడుదలవుతున్నాయి. సినిమా స్టార్ కాగానే హీరో కనిపించే విధానానికి చెక్ పెట్టేస్తున్నారు మేకర్స్. గతంలో ఓ స్పెషల్ సాంగ్ లేదా ఓ చిన్న ఎలివేషన్లతో హీరో ఎంట్రీ ఉండేది. కానీ ఇప్పుడు మాత్రం మినిమం అరగంట గ్యాప్ ఉండాల్సిందే. ఈ మధ్య సలార్, కల్కిలో అరగంట తర్వాతే యంగ్ రెబల్ స్టార్ దర్శన భాగ్యం లభించింది.. జస్ట్ కటౌట్ కనిపిస్తే చాలు అనుకుంటు-న్న ఫ్యాన్స్. ఈ గ్యాప్ పెద్దగా లెక్క చేయడం లేదు. ఇప్పుడు కూలీ, వార్ 2లో రజనీకాంత్, జూనియర్ ఎంట్రీ- కూడా ఇలాగే ఎ÷-లాన్ చేసినట్లు- టాక్ నడుస్తోంది. కూలీలో రజనీకాంత్ స్క్రీన్ పై కనిపించేంది మూవీ స్టార్ట్ అయిన గంట తర్వాత అన్నది బజ్ నడుస్తోంది. ఈ గంటలోనే మిగిలిన క్యారెక్టర్లన్నింటినీ చూపించబోతున్నాడట లోకేశ్ కనగరాజ్. అటు- బాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమౌతున్న తారక్ కూడా - టైటిల్ కార్డ్స్ పడిన అరగంట తర్వాతే కనిపించబోతున్నాడట. వార్ 2లో హృతిక్- తారక్ ఫేస్ ఆఫ్ అండ్ సాంగ్ స్క్రీన్ తగలబడి పోతాయంటున్నారు బాలీవుడ్ క్రిటిక్స్. ఇలా హీరోలను సినిమా స్టార్టయిన అరగంటకు, గంటకు చూపించి ప్రేక్షకుడికి అ-టె-న్షన్ క్రియేట్ చేస్తున్నారు మేకర్స్. ఏదేమైనా తమ ఫేవరేట్ హీరోల కోసం ఎంత సేపైనా వెయిట్ చేసేందుకు రెడీగానే ఉన్నారు డై హార్ట్ ఫ్యాన్స్. రెండు హై ఆక్టేన్ మూవీస్ కూలీ, వార్ 2 బాక్సాఫీస్ దగ్గర బిగ్గెస్ట్ వార్‌కు రెడీ అవుతున్నాయి. రెండూ తెలుగు సినిమాలు కాదు కానీ అలా అని పొరుగు సినిమాలనీ తీసేయలేం. ఎందుకంటే ఇద్దరు టాలీవుడ్ బిగ్గెస్ట్ స్టార్ హీరోలు నాగార్జున, జూనియర్ ఎన్టీఆర్ ఈ చిత్రాల్లో భాగం కాబోతున్నారు.




# చిత్రీకరణలు ఆపాల్సిందే

## తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కీలక నిర్ణయం




సినీ కార్మికుల వేతనాల పెంపు అంశంపై నిర్మాతలు ఫిల్మ్ ఫెడరేషన్ నాయకుల మధ్య జరుగుతున్న చర్చలు ఇంకా కొలిక్కి రాలేదు. ఈ నేపథ్యంలో తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఎలాంటి చిత్రీకరణలు చేయొద్దని నిర్మాతలకు కఠిన ఆదేశాలు జారీ చేసింది. ఫిల్మ్ ఫెడరేషన్ యూనియన్ల తో ఎవరూ సంప్రదింపులు చేయొద్దని తెలిపింది. తదుపరి సూచనలు ఇచ్చే వరకూ ఆదేశాలు అమల్లో ఉంటాయని వెల్లడించింది.స్టూడియోలు, ఔట్ డోర్ యూనిట్లు- అనుమతి లేకుండా ఎలాంటి సేవలు అందించవద్దు. ఈ ఆదేశాలను నిర్మాతలు, స్టూడియో యజమానులు తీవ్రంగా పరిగణించాలి. తెలుగు సినీ పరిశ్రమలోని 24 విభాగాల ఫెడరేషన్‌లోని అన్ని యూనియన్లు ఏకపక్షంగా సమ్మెకు పిలుపునివ్వడంతో ఈ నిర్ణయం తీసుకున్నాం. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు. చర్చలు, సంప్రదింపులకు తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు దూరంగా ఉండాలి. తదుపరి సూచనలు ఇచ్చే వరకూ ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయి.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,